ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

పల్నాడు జిల్లా వార్తలు

5

శనివారం 4 అక్టోబరు 2025

అమృత్ 2.0..

పురాల పౌరుల తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత్ 2.0 పథకం అమలుకు ఆమోదం లభించింది. రాష్ట్ర సచివాలయంలో సీఎం నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన శుక్రవారం జరిగిన మంత్రిమండలి సమావేశంలో అమృత్ పనులపై చర్చించారు. పనులు చేపట్టేందుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. దీంతో పనులు చేపట్టేందుకు మార్గం సుగమం అయింది. రూ 1,136 కోట్ల వ్యయంతో పనులు చేపట్టనున్నారు. ఈ మేరకు టెండర్లు నిర్వహించేందుకు పబ్లిక్‌హెల్త్ శాఖ సమాయత్తమవుతోంది.

- రూ 1,136 కోట్ల వ్యయంతో 86 పనులు
- టెండర్లు నిర్వహించేందుకు పబ్లిక్ హెల్త్ శాఖ ఏర్పాట్లు



అమృత్ పథకంలో ప్రతిపాదించిన నరసరావుపేటలోని కత్తవ చెరువు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల పరిధిలోని, మున్సిపాలిటీలు, గుంటూరు కార్పొరేషన్ సహా అమృత్ పథకం కింద నీటి పథకాల విస్తరణ, చెరువుల అధునికీకరణ, మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్మాణ పనులు చేపట్టాల్సి ఉంది. ఇందులో భాగంగా పురపాలక సంఘాల్లో తాగు నీటి పథకాలను రానున్న 25 ఏళ్లలో పెరిగే జనాభాకు అనుగుణంగా విస్తరించడం. నీటి నిల్వ చెరువులు అభివృద్ధి. పైపులైన్లు ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం. 24/7 నీటిని సరఫరా చేసే దిశగా నీటి పథకాలను అభివృద్ధి. మురుగునీటి సమస్యలపై దృష్టి సారించడం. మురుగు నీటి శుద్ధి ప్లాంట్‌ల నిర్మాణం. పట్టణాల్లో భూగర్భ జలాలను పెంపొందించేందుకు చెరువులను అభివృద్ధి చేయడం. చెరువుల్లో పూడిక తీత, కట్టలు పటిష్టం, వీటిపై వాకింగ్ ట్రాక్‌ల నిర్మాణం. పట్టణాల్లో వైసీపీ ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేసిన సెంటు స్థలం కాలనీలకు తాగు నీటి సరఫరా. అయా కాలనీలకు పైపు లైన్లు, ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం, గృహాలకు కుళాయి కనెక్షన్‌లు ఇవ్వడం. అయా పనులు అమృత్ పథకం కింద చేపట్టనున్నారు. అయా పనులు పూర్తి చేస్తే పురాల్లో తాగు, మురుగు నీటి కష్టాలు తీరుతాయి. దీనికి గాను 1092.40 కోట్ల వ్యయంతో గతంలో టెండర్లు నిర్వహించగా ఎస్‌ఓఆర్ రేట్లు పెరగడంతో టెండరును నిలిపివేశారు. దీంతో ప్రామాణిక రేట్లు(ఎస్‌ఓఆర్) పెరగడంతో 86 పనుల వ్యయం రూ.1,136కోట్లకు పెరిగింది. పెరిగిన రేట్లకు అనుమతికి సంబంధించిన ఫైల్ మునిసిపల్ పరిపాలన విభాగం వద్ద గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉంది. ప్రస్తుతం మంత్రి మండలి ఆమోదంతో ఫైలు కదిలింది. ఆయా అధికారులు టెండర్ల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు.

తొలిసారిగా చామ్ విధానంలో పనులు

రాష్ట్రంలోనే తొలిసారిగా అమృత్ పథకం 2.0 కింద చేపట్టే ప్రగతి పనులను నూతన విధానంలో చేపట్టనున్నారు. రాయితీ హైబ్రీడ్ యాన్యుటీ మోడల్(చామ్) కింద పనులు చేపట్టేందుకు మంత్రివర్గం ఆమోదించింది. ఇప్పటి వరకు జాతీయ రహదారుల నిర్మాణంలో వినియోగించిన పీపీపీ తరహాలోనే చామ్ విధానం కూడా ఉంది. 50శాతం నిధులు ప్రభుత్వం ఇస్తోంది. 50శాతం నిధులు కాంట్రాక్టర్ భరించాలి. సదరు సంస్థ ఖర్చు చేసే 50 శాతం నిధులను వడ్డీతో కలిపి 40 వాయిదాల్లో ప్రభుత్వం చెల్లిస్తుంది. ఈ విధానంలోనే గతంలో కూడా టెండర్లు నిర్వహించగా అవగాహన లేమితో కాంట్రాక్టర్లు టెండర్ దాఖలు చేసేందుకు ముందుకు రాకపోవడంతో టెండర్‌ను వాయిదా వేశారు. కాంట్రాక్టర్లకు పబ్లిక్ హెల్త్ శాఖ అధికారులు అవగాహన కల్పించారు. దీంతో ప్రముఖ నిర్మాణ రంగ సంస్థ ప్రతిపాదించిన పనులు స్వయంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించింది. సదరు సంస్థ టెండరు దాఖలు చేసేందుకు సమాయత్తమవుతున్నట్టు సమాచారం.



నరసరావుపేటలోని శృంగేరి శంకరమఠంలో శారదా అమ్మవారికి రాజరాజేశ్వరి అలంకారం

వైభవంగా విజయదశమి వేడుకలు

విజయదశమి వేడుకలు వైభవంగా ముగిశాయి. నవరాత్రులు పూజలు నిర్వహించిన భక్తులు దసరా రోజు ఆలయాలకు పోటెత్తారు. భక్తిశ్రద్ధలతో సాముహిక పూజలు, సహస్ర నామార్చనలు నిర్వహించారు. అమ్మవారికి విశేష అభిషేకాలు, అర్చనలు, అలంకరణలు జరిగాయి. ప్రజలు ఆయుధ పూజలో నిమగ్నమయ్యారు. వస్తువులు, వాహనాలను అలంకరించి.. ప్రత్యేక పూజలు చేయించారు. కొన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాలకు ఊరేగింపు నిర్వహించి, నిమజ్జన కార్యక్రమం పూర్తి చేశారు.

- నరసరావుపేట, ఆంధ్రజ్యోతి

ఏఓల ప్రమోషన్‌లు.. ఇంకెప్పుడు!?

- పదోన్నతి ఫైల్‌కు కొర్రీల మీద కొర్రీలు



నరసరావుపేట, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ అధికారులకు ఏఓ (అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్)ల ప్రమోషన్‌లకు సంబంధించిన ఫైల్‌తో బంతాట ఆడుతున్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ ప్రమోషన్‌ల ప్రక్రియ ఈ ఏడాది మేలోనే ముగిసింది. కేవలం ఉమ్మడి గుంటూరు జిల్లా లో మాత్రమే ఇంకా పురిటి నొప్పులు పడుతూనే ఉంది. సీనియర్ అసిస్టెంట్ నుంచి ఏఓలు గా ప్రమోషన్ పొందే వారి సంఖ్య తక్కువగానే ఉన్నప్పటికీ సంబంధిత ఫైల్ కు మాత్రం అధికారులు పోటీలుపడీ మరీ కొర్రీలు వేస్తుండటం చర్చనీయాం శంగా మారింది. ప్రస్తుతం ఉమ్మడి గుంటూరు జిల్లా లో 57 మండలాలు ఉండగా 67 ఏఓ పోస్టు లు ఉన్నాయి. వాటిలో సుమారు 13 ఏఓ పోస్టు లు ఖాళీ గా ఉన్నాయి. నిబంధనల ప్రకారం అధికారులు అర్హులైన సీనియర్ అసిస్టెంట్‌లకు పదోన్నది కల్పించి ఆ పోస్టు ల్లో నియమించాలి. అందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎప్పుడో గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

ఎప్పుడూ ఏదో ఒక సాకు...

ఉమ్మడి జిల్లాలో బొల్లాపల్లి, గురజాల, శావల్యాపురం, పిట్టలవాని పాలెం, ప్రత్తిపాడు, ఈపూరు, నూజెండ్ల,రాజుపాలెం, రొంపిచర్ల మండలాల్లో పూర్తి స్థాయి ఖాళీ లువున్నాయి. అవికాక మరికొన్ని ఖాళీలు కూడా ఉన్న ట్లు తెలుస్తుంది. గత ఐదు నెలలుగా పదోన్నతికి అర్హత కలిగిన సీనియర్ అసిస్టెంట్‌లు జిల్లా పరిషత్ చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. అయినా సంబంధిత ఫైల్ ను సక్రమంగా రూపొందించాల్సిన ఏ సెక్షన్ అధికారులు ఏదో ఒక పొరపాటు చేయటం దానిమీద అధికారులు చర్చించాలి(డిస్కషన్)అని రాయడం పరిపాటిగా మారింది.

ప్యానల్ లేకుండా జాబితా తయారు...

వాస్తవానికి ప్రమోషన్ ప్రక్రియ కు ముందు అర్హులైన వారితో ప్యానల్ రూపొందించాలి. జిల్లా పరిషత్ అధికారులు తాజాగా రూపొందించిన జాబితా వివాదాస్పదం కావటానికి అదే కారణం గా కనిపిస్తుంది. కనీసం 30 మంది తో ప్యానల్ రూపొందించి అందులో అర్హులైన వారికి ప్రమోషన్‌లు

(మిగతా 6లో..)

- బీబీనగర్ యార్డు - బొమ్మాయిపల్లి మధ్యన ఏర్పాటు
- టెండర్ ప్రక్రియ ప్రారంభించిన రైల్వే శాఖ
- రూ. 83.52 కోట్లు వెచ్చించి నిర్మాణం
- ఉపరితల క్రాసింగ్ సమస్య నివారించడమే లక్ష్యం

పగిడిపల్లి వద్ద.. ఆర్‌వోఆర్

గుంటూరు, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్ వైపు నుంచి గుంటూరు వైపునకు వచ్చే రైళ్లు పగిడిపల్లి వద్ద తలెత్తుతోన్న ఉపరితల క్రాసింగ్ సమస్యకు పరిష్కారంగా రైల్ ఓవర్ రైలు(ఆర్‌వోఆర్) నిర్మాణానికి దక్షిణ మధ్య రైల్వే ఉపక్రమించింది. ఇప్పటికే అన్ని అనుమతులు తీసుకొన్న రైల్వే శాఖ తాజాగా టెండర్ నోటీసుని విడుదల చేసింది. గరిష్ఠంగా రెండేళ్ల కాలవ్యవధిని నిర్మించి ఈ ప్రాజెక్టుని పూర్తి చేయాలన్న షరతుని కూడా పొందుపరిచింది. ఈ పనులు పూర్తి అయితే పగిడిపల్లి ఛేంజ్‌వోవర్ వద్ద ఎలాంటి నిలుపుదల, వేగ నిరోధకాలు లేకుండానే రైళ్లు గుంటూరు డివిజన్ వైపునకు కూత పెడతాయి. దీని వలన సమయపాలన కూడా పెరుగుతుందని రైల్వే అధికారవర్గాలు చెబుతున్నాయి.

గుంటూరు రైల్వే డివిజన్ పరిధి నడికుడి మార్గంలో ప్రస్తుతం పగిడిపల్లి(తెలంగాణ) వరకు కలిగివున్నది. సికింద్రాబాద్ నుంచి వచ్చే రైళ్లు ఇక్కడ కాజీపేట మార్గం నుంచి ఉపరితల క్రాసింగ్ అయి గుంటూరు డివిజన్‌లోకి ప్రవేశించాలి. ఒకవేళ కాజీపేట వైపు నుంచి సికింద్రాబాద్‌కు అదే సమయంలో ఏదైనా రైలు వస్తే గుంటూరు డివిజన్‌లోకి రావాల్సిన రైలుని పగిడిపల్లి వద్ద నిలిపేస్తున్నారు. కాజీపేట వైపు నుంచి వచ్చే రైలు ఇక్కడ దాటుకొని వెళ్లిన తర్వాతనే గుంటూరు డివిజన్‌లోకి రైలు రావడానికి క్లియరెన్స్ ఇస్తున్నారు. అలానే ఉపరితల క్రాసింగ్ కావడానికి వేగాన్ని కూడా 30 కిలోమీటర్లకు తగ్గిస్తున్నారు. దీని వలన ఇక్కడ సమయపాలన దెబ్బతింటున్నది.

ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా బొమ్మాయిపల్లి వద్ద నుంచి బీబీనగర్ యార్డు వరకు ఆర్‌వోఆర్ నిర్మాణాన్ని రైల్వే శాఖ ప్రతిపాదించింది. ఇందుకోసం రూ. 83.52 కోట్లతో అంచనాలను రూపొందించి రైల్వేబోర్డుకు నివేదించి ఆమోదం పొందింది. దీని వలన బీబీనగర్ వద్దనే గుంటూరు వైపునకు వచ్చే రైలు ఆర్‌వోఆర్ మీదగా ప్రయాణించి బొమ్మాయిపల్లి వద్ద కిందికి దిగిపోతుంది. ఈ కారణంగా ఉపరితల క్రాసింగ్ సమస్య అనేదే ఉత్పన్నం కాదు. అలానే వేగం తగ్గించాల్సిన అవసరం ఉండదు. ఈ నెల 23వ తేదీ వరకు టెండర్లు స్వీకరించి ఆ తర్వాత ఏజెన్సీని ఖరారు చేస్తారు. రెండేళ్లలోనే ఈ ప్రాజెక్టుని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని రైల్వే శాఖ నిర్ణయించింది.



పగిడిపల్లి వద్ద ఉపరితల క్రాసింగ్ సమస్యలు తలెత్తుతున్న ప్రదేశం

సొసైటీ బ్యాంకుల్లో భోక్తలను వదిలేది లేదు

- డీసీసీబీ చైర్మన్ మక్కెన

గుంటూరు, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వ హయాంలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల్లో అక్రమంగా రుణాలు పొందిన భోక్తలు ఎంతటి వారైనా.. వదిలేది లేదని మాజీ ఎమ్మెల్యే, బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు హెచ్చరించారు. స్థానిక బ్రాడీపేటలో నున్న ఎన్‌టీఆర్ సహకార భవన్‌లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో కోట్లాది రూపాయల కుంభకోణం జరిగిందన్నారు. దీనిపై ఇప్పటికే విచారణ జరిగిందని, నివేదికలు వచ్చాక చర్యలుంటాయని పునరుద్ఘాటించారు. గురజాలలో కోల్డ్ స్టోరేజ్ యజమానితో అక్రమార్కులు కుమ్మక్కై రూ.12 కోట్లు కుంభకోణం చేశారని, ఇందులో కొందరు అధికారుల పాత్ర కూడా ఉన్నట్లు



మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు తదితరులు

(మిగతా 6లో..)

కృష్ణానదికి తగ్గిన వరద

- ఊపిరి పీల్చుకున్న తీర ప్రాంతవాసులు
- ముంపు నుంచి బయటపడ్డ గ్రామాలు
- వాణిజ్య, కూరగాయ పంటలకు తీవ్ర నష్టం
- పునరావాస కేంద్రాల నుంచి ఇళ్లకు ప్రజలు



8లో.. ↑ ↓ 6లో..

ప్రకృతి వ్యవసాయం పరిశీలనకు రాష్ట్రంలో విదేశీ బృందం

9 మంది గంజాయి విక్రేతల అరెస్టు

- రూ.10 లక్షల విలువైన గంజాయి స్వాధీనం

ఆటో డ్రైవర్ సేవలో..

- జిల్లాలో 8,884 మంది ఆటోవాలాలకు లబ్ధి
- నేడు రూ.13.32కోట్లు డ్రైవర్ ఖాతాలకు జమ



(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

కూటమి ప్రభుత్వం సంక్షేమం దిశగా మరో అడుగు వేస్తోంది. ఇప్పటికే పెద్ద ఎత్తున సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం, ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ఆటో డ్రైవర్ సేవలో పేరుతో మరో సంక్షేమ పథకాన్ని శనివారం నుంచి అమలు చేయనుంది. పల్నాడు జిల్లాలో 8,884 మంది ఆటో డ్రైవర్లకు రూ 13.32 కోట్లు లబ్ధి చేకూరనుంది. స్త్రీశక్తి పథకం సూపర్ హిట్ కావడం.. ఆర్టీసీ బస్సుల్లో పెద్ద ఎత్తున మహిళలు ఉచిత ప్రయాణం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కొంత మేర ఆటో డ్రైవర్లకు ఆదాయం తగ్గిందన్న అంశాన్ని ప్రభుత్వం గుర్తించింది. దీంతో వీరికి ఆర్థికంగా చేయూతనందించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది.

సొంత ఆటో.. మోటార్‌క్యాబ్.. మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలబడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని రూపొందించి అమలు చేస్తోంది. ఈ పథకం కింద ఒక్కొక్క డ్రైవర్‌కు ఏడాది రూ 15 వేలు చెల్లించనుంది. ఈ మొత్తం ఒకేసారి శనివారం డ్రైవర్ల బ్యాంకు ఖాతాలకు జమ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవణ్ కల్యాణ్ ఉదయం 11 గంటలకు ప్రారంభించనున్నారు.

సొంత ఆటో, క్యాబ్ కలిగి వాటిపై ఆధారపడి జీవిస్తున్న వారి కోసం ఆటో డ్రైవర్ సేవలో పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. ఈ పథకం కింద 8,884 మంది డ్రైవర్లను లబ్ధిదారులుగా నిర్ధారించారు. వీరందరికి ప్రభుత్వం వారి బ్యాంకు ఖాతాలకు రూ 13.32 కోట్లు జమ చేస్తోంది. లబ్ధిదారుల్లో 8,092 మంది ఆటో డ్రైవర్లు, 557 మంది క్యాబ్ డ్రైవర్లు, 235 మంది మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్‌లు ఉన్నట్టు రవాణా శాఖ ప్రకటించింది.

పల్నాడుకు.. 51 స్వచ్ఛాంధ్ర అవార్డులు

- 6న ఇన్‌చార్జ్ మంత్రి ద్వారా ప్రదానం
- కలెక్టర్ కృతికా శుక్లా



నరసరావు పేట, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి) : పల్నాడు జిల్లాకు 51 స్వచ్ఛాంధ్ర అవార్డులు వచ్చాయని కలెక్టర్ కృతికా శుక్లా శుక్రవారం తెలిపారు. స్వచ్ఛత కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న స్వచ్ఛాంధ్ర అవార్డులను 6న ఇన్‌చార్జ్ మంత్రి చేతుల మీదుగా ప్రదానం చేయనున్నట్లు ఆమె వివరించారు. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుల పేరుతో కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛతా అవార్డులను ప్రకటిస్తోందని, అదే బాటలో స్వచ్ఛాంధ్ర అవార్డులు ప్రదానం చేయడం ద్వారా దేశంలోనే మొదటి స్వచ్ఛతా అవార్డులను అందిస్తున్న రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ అవతరించిందని ఆమె తెలిపారు. జిల్లా స్థాయిలో 16 విభాగాల్లో 51 మంది వ్యక్తులు, సంస్థలు అవార్డులు దక్కించుకున్నాయన్నారు.

ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, బహిరంగ ప్రదేశాలలో శుభ్రత, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం, సుస్థిర పద్ధతుల్లో కొత్త ప్రమాణాలను నిర్ణయించడం తదితర అంశాలలో అవార్డు గ్రహీతలు పని చేయడం జరిగిందన్నారు. స్వయం మూల్యాంకనం, జిల్లా అధికారుల పరిశీలన, తృతీయ పక్ష మూల్యాంకనంగా, మూడు దశల్లో స్వచ్ఛాంధ్ర అవార్డులు - 2025 రేటింగ్, ర్యాంకింగ్ జరిగిందన్నారు. స్వయంమూల్యాంకనంలో 1,20,057 కేంద్రాలు పాల్గొన్నాయని, జిల్లా స్థాయి పరిశీలనలో 1,12,833 కేంద్రాలలో నిర్వహించడం జరిగిందని వివరించారు. స్వచ్ఛాంధ్ర 2025 విజేతలను కలెక్టర్ అభినందించారు.

స్వచ్ఛాంధ్ర అవార్డుల విజేతలు వీరే..

ఉత్తమ స్వచ్ఛాంధ్ర ఎన్‌జీవోగా చిలకలూరిపేట అసిస్ట్ సంస్థ, స్వచ్ఛ అంగన్‌వాడీలుగా దాచేపల్లి మండలం గామాలపాడు అంగన్‌వాడీ, పెదకూరపాడు మండలం జలాలపాలెం, అమరావతి మండలం లింగాపురం, నూజెండ్ల మండలం మృత్యుంజయపురం, యడ్లపాడు మండలం వంకాయలపాడు అంగన్‌వాడీలు అవార్డులకు ఎంపికయ్యాయి. స్వచ్ఛ ఆర్టీసీ బస్టాండ్‌గా పిడుగురాళ్ల బస్టాండ్, స్వచ్ఛ ప్రభుత్వ కార్యాలయాలుగా కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, గురజాల ఆర్డీవో కార్యాలయం, స్వచ్ఛ పంచాయతీలుగా చామర్రు, భట్లూరు, గుడిపూడి, నడిగడ్డ, నరసింగపాడు పంచాయతీలు అవార్డుకు ఎంపికయ్యాయి. స్వచ్ఛ ఆస్పత్రులుగా చిలకలూరిపేట పురుషోత్తమపట్నం పీహెచ్‌సీ, మాచర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్, జీఏడీ అమరావతి, స్వచ్ఛ వసతి గృహాలుగా వినుకొండ బీసీ బాలికల వసతి గృహం, ఈపూరు జీటీడబ్ల్యూ హాస్టల్, స్వచ్ఛ పరిశ్రమలుగా మాచర్ల కేసీపీ, చెట్టినాడ్ సిమెంట్ కంపెనీ, ఆంధ్ర సిమెంట్ కంపెనీ, గురజవోలు జ్యోతిర్మయి టెక్స్‌టైల్స్ యడ్లపాడు ఎస్ఎస్ఎల్ టెక్స్‌టైల్స్ సంస్థలు అవార్డులకు ఎంపికయ్యాయి.

స్వచ్ఛ మునిసిపాల్టీలగా వినుకొండ, స్వచ్ఛ రెసిడెన్సియల్ స్కూల్స్‌గా బెల్లంకొండ కేజీబీవీ, స్వచ్ఛ రైతు బజారుగా అమరావతి పాత బస్టాండ్ రైతు బజార్, స్వచ్ఛ స్కూల్స్‌గా చిలకలూరిపేట శారదా వీ ఆర్ఎస్, వీవీసౌత్ హైస్కూల్, క్రోసూరు ఏపీఎం స్కూల్, అచ్చంపేట కేజీబీవీ, నకరికల్లు జడ్పీ హై స్కూల్, స్వచ్ఛ స్లమ్ లెవల్ ఫెడరేషన్‌గా మాచర్ల నెహ్రూనగర్ ఎయిడెడ్ క్రెడిట్ సొసైటీ. నరసరావుపేట ప్రకాష్‌నగర్ మణికంఠ స్లమ్ సమైక్య, దాచేపల్లి జానకీ స్లమ్ మహిళా సంఘం, స్వచ్ఛ విలేజ్ ఆర్గనైజేషన్‌గా చంద్రాజుపాలెం, గణపవరం, కొత్త పల్లి, లింగంగుంట్ల, ఎనుగు పాలెం, వీట్టంబండ, ఉత్తమ గ్రీన్ అంబాసిడర్లుగా గరికపాటి మరియమ్మ, మురికిపూడి సుబ్బారావు, కుంభా ఆదెయ్య, కారుచోల రాణి, ఉత్తమ స్వచ్ఛ వారియర్స్‌గా పేరపోగు మరియ బాబు, అనకాపల్లి నాగేశ్వరరావు, టీ సంతోషం, జేల్టి రమేష్, ఎన్ వెంకటేశ్వరులు ఎంపికయ్యారు. వీరిందరికి 6న అవార్డులు అందజేయనున్నారు.

ప్రొటీన్ అధికంగా ఉండే పన్నీర్ తయారీ : ధూళిపాళ్ళ


సంగం డెయిరీలోని దుర్గా పూజలో ఎమ్మెల్యే నరేంద్ర కుమార్ దంపతులు

చేబ్రోలు, అక్టోబరు3(ఆంధ్రజ్యోతి): ప్రొటీన్ అధికంగా ఉన్న పన్నీరును తయారు చేసి.. విడుదల చేస్తున్నట్లు సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ తెలిపారు. గురువారం వడ్లమూడి సంగం డెయిరీలో ఆయుధపూజ కార్యక్రమంలో చైర్మన్ నరేంద్ర కుమార్, జ్యోతిర్మయి దంపతులు పాల్గొన్నారు. అనంతరం సంగం డెయిరీలో రూపొందించిన ప్రొటీన్ అధికంగా ఉండే పన్నీర్‌ను మార్కెట్లోకి విడుదల చేశారు. అత్యాధునిక సాంకేతికత గల మల్టీ వ్యాక్ ప్యాకేజింగ్‌లో ఈ పన్నీర్ ఎక్కువ కాలం నిల్వ ఉంటుందని తెలిపారు. అన్ని ప్రాంతాలకు సరఫరా చేయడం ద్వారా అందరికీ స్వచ్ఛమైన సురక్షితమైన పన్నీర్‌ను వినియోగదారులకు అందించే వెసులుబాటు ఉందన్నారు. 200 గ్రాముల, 500 గ్రాములు, కేజీ ప్యాకింగ్‌లో వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించారు. డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ పి గోపాలకృష్ణ, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పెదవడ్లపూడి బాబాను దర్శించుకున్న పీవీ సింధు


పీవీ సింధుకు జ్ఞాపికను అందజేస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు

మంగళగిరి, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు కుటుం బ సభ్యులతో కలిసి పెదవడ్లపూడిలోని భగవాన్ శ్రీ సత్య షిర్డి సాయిబాబా మందిరాన్ని దర్శిం చారు. సింధు, ఆమె భర్త దత్తసాయి, తండ్రి పీవీ రమణలకు మందిర కమిటీ చైర్మన్ పాతూరి నాగభూషణం, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. బాబా వారికి ప్రత్యేక పూజల అనంతరం గోమాత-గోశాలను సందర్శించి గోవులకు ఆహారం అందించారు. సింధు దంపతులను నాగభూషణం శాలువాతో సత్కరించి, బాబా వారి చిత్రపటం బహూకరించారు. అనంతరం పీవీ సింధు మాట్లాడుతూ సాయిబాబాను దర్శించుకోవడంతోపాటు గోసేవలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. గోశాల కన్వీనర్ పాతూరి శ్రీనివాసరావు, యలమంచిలి జగదీశ్‌బాబు, అన్నే శరత్, చర్లపల్లి కిరణ్, ఏళ్ల కిరణ్, మునునూరు ప్రసాద్, జవ్వాది అమ్మయ్య చౌదరి, సుబ్బారావు పాల్గొన్నారు.

తూములూరు గ్రామంలో భారీ చోరీ

కొల్లిపర, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): తూములూరులో మోటూరు మధుసూదనరావు ఇంట్లో బీరువా తాళాలు పగలగొట్టి సుమారు రూ.10లక్షల విలువ గల అభరణాలు దోచుకెళ్లారు. పోలీసుల వివరాల మేరకు.. తూములూరుకు చెందిన మధుసూదనరావు రాజోలులో రైస్‌మిల్ నడుపుతూ ఉండగా ఆయన భార్య పిల్లలు పండక్కి నరసరావుపేట వెళ్లారు. ఇంటి తాళం పగలగొట్టి ఉండటం గమనించిన చుట్టుపక్కల వారు మధుసూదనరావుకు తెలియజేశారు. ఆయన ఇంటికి వచ్చి చూడగా బీరువాలో ఉన్న ఉంగరం, రెండు గాజులు, బ్రాస్‌లెట్, 3 గొలుసులు దొంగనం జరిగినట్లు గుర్తించి, పోలీసులకు సమాచారం అందించారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ కోటేశ్వరరావు ఘటన స్థలానికి చేరుకుని మధుసూదనరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి విచారణ చేస్తున్నారు.

జీఎస్టీ తగ్గింపుతో చౌకగా చేనేత వస్త్రాలు


చేనేత వస్త్రాల పరిశీలనలో రీజనల్ డైరెక్టర్ భీమయ్య

గుంటూరు సిటీ, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): జీఎస్టీ 2.0లో వస్త్రాలపై పన్నులు తగ్గడంతో.. చేనేత వస్త్రాలు వినియోగదారులకు తక్కువ ధరకే లభ్యమవుతున్నాయని చేనేత, జౌళి శాఖ ప్రాంతీయ ఉపసంచాలకులు వి.భీమయ్య తెలిపారు. శుక్రవారం లక్ష్మీపురంలోని ఆప్కో దుకాణంలో జీఎస్టీ 2.0 వేడుకలు, సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించారు. వస్త్రాలపై పన్ను తగ్గింపు ప్రయోజనాలను చేనేత, జౌళి, జీఎస్టీ (సేల్స్ టాక్స్), పరిశ్రమల శాఖ, ఖాదీ గ్రామీణ పరిశ్రమల శాఖల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. వివిధ రకాల వస్త్రాలపై తగ్గిన పన్నుల వివరాలతో దుకాణం వద్ద ప్రచార పోస్టర్లను ప్రదర్శించారు. రీజనల్ డైరెక్టర్ వి భీమయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు.. తగ్గిన పన్నులపై ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించేలా.. ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల చిన్న వ్యాపారులు, చేనేత ఉత్పత్తిదారులకు పన్ను భారం తగ్గుతుందని, చేనేత వస్త్రాలు చౌకగా లభిస్తాయన్నారు. జీఎస్టీ (రాష్ట్ర పన్నులు) అసిస్టెంట్ కమిషనర్ కేదార స్వామి మాట్లాడుతూ దేశంలో 2017 జులైలో జీఎస్టీ పన్ను 395 వస్తువులపై 5, 12, 18, 28 శాతాలుగా నాలుగు స్లాబ్ రేట్లలో అమలు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం జీఎస్టీ 2.0 లో తీసుకువచ్చిన నూతన సంస్కరణల ప్రకారం వివిధ రకాల వస్తువులపై కొన్నింటికి పూర్తిస్థాయిలో పన్ను తొలగించడంతోపాటు 6 శాతం, 12 శాతం రెండు స్లాబు రేట్లు మాత్రమే అమలు చేయడం జరిగిందన్నారు. పరిశ్రమల శాఖ ఏడీ మణికుమారి, ఖాదీ గ్రామీణ పరిశ్రమల శాఖ ఏడీ షేక్ అబ్దుల్ రషీద్, జీఎస్టీ అధికారి నల్లపాటి శ్రీనివాసరావు, పరిశ్రమ శాఖ సూపరింటెండెంట్ నాగరాణి, చేనేత , జౌళి శాఖ అభివృద్ధి అధికారులు బి శ్రీధర్ బాబు, కే రాజ వర్ధన్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ పరిశీలనలో విదేశీయుల బృందం


విదేశీయుల బృందంలోని సభ్యులు

గుంటూరు సిటీ, అక్టోబర్ 3(ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయం పట్ల ప్రత్యక్ష అనుభవం పొందేందుకు బ్రెజిల్, యూఏఈ, శ్రీలంక దేశాలకు చెందిన 30 మంది సభ్యుల ప్రతినిధుల బృందం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎనిమిది రోజులపాటు సందర్శించనుంది. ఈ పర్యటన రైతు సాధికార సంస్థ, అంతర్జాతీయ గుర్తింపు పొందిన "నౌ" (ఎన్ ఓ డబ్ల్యు) పార్ట్నర్స్ ద్వారా నిర్వహించబడుతుంది. శుక్రవారం గుంటూరులోని ఓ ప్రైవేట్ హోటల్‌లో సమావేశం నిర్వహించారు. శనివారం నుంచి వారం రోజులపాటు జరుగనున్న క్షేత్రస్థాయి సందర్శనలను దృష్టిలో ఉంచుకొని రైతు సాధికార సంస్థ సీనియర్ అధికారులు వారికి తగిన సమాచారాన్ని పవర్ పాయింట్ ద్వారా అందించారు. ఈరోజు ప్రతినిధుల బృందాన్ని ఆర్.వై.ఎస్.ఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బి.రామారావు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నీరజ స్వాగతించారు. అనంతరం ఆర్.వై.ఎస్.ఎస్ విజన్, మిషన్, నిర్మాణాన్ని పరిచయం చేశారు. అనంతరం వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రకృతి వ్యవసాయ విస్తరణకు సహకరిస్తున్న "నౌ" పార్ట్నర్స్ ఫౌండేషన్, నౌ ఇన్వెస్ట్‌మెంట్ పార్ట్నర్స్ వ్యవస్థాపకులు, చైర్మన్ వాల్టర్ లింక్, బ్రెజిల్ డైరెక్టర్ లియోనార్డో అండ్రాడేల నేతృత్వంలో ఈ పర్యటన కొనసాగుతోంది. ఐ క్రాఫ్ శ్రీలంక దేశ డైరెక్టర్, యూఏఈకి చెందిన న్యూయార్క్ యూనివర్సిటీ నేత కూడా ఈ బృందంలో పాల్గొన్నారు. బృందంలో ప్రపంచ స్థాయిలో సుస్థిర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే నాయకులు, బ్రెజిల్ వ్యవసాయ, కుటుంబ వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు, ప్రభావవంతమైన సహకార సంఘాలు, ఉత్పత్తిదారుల సంఘాల ప్రతినిధులు, ప్రధాన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సివిల్ సొసైటీ సంస్థల నేతలు ఉన్నారు.

19న బీసీఈఎఫ్ రాష్ట్ర ద్వితీయ మహాసభ

● బీసీ ఉద్యోగుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శివ పూర్ణయ్య


ప్రసంగీస్తున్న శివ పూర్ణయ్య

గుంటూరు కార్పొరేషన్, అక్టోబర్3 (ఆంధ్రజ్యోతి): గుంటూరు నగరంలో పెన్షనర్ హోమ్‌లో ఈ నెల 19న రాష్ట్ర బీసీ ఉద్యోగుల ఫెడరేషన్ ద్వితీయ మహా సభ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర బీసీ ఉద్యోగుల ఫెడరేషన్ అధ్యక్షుడు గుంటుపల్లి శివ పూర్ణయ్య తెలిపారు. శుక్రవారం గుంటూరు పెన్షనర్ హోమ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..సభను విజయవంతం చేసేందుకు ఆదివారం సాయంత్రం రాష్ట్ర , జిల్లా, నగర కార్యవర్గ సభ్యులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర మహాసభలో పదోన్నతులలో బీసీ ఉద్యోగులకు మెరిట్ కం రోస్టర్ విధానాన్ని అమలుపై చర్చ జరుగుతుందన్నారు. తదుపరి రాష్ట్ర కమిటీ ఎన్నిక నిర్వహించబడుతుందని శివ పూర్ణయ్య పేర్కొన్నారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వీవీ రమణయ్య, వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.వి ప్రసాద్, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె. నరసింహారావు, సలహా మండల చైర్మన్ సత్యనారాయణ, జిల్లా అధ్యక్షులు ఎం సుబ్బారావు, నగర అధ్యక్షులు శ్రీనివాసరావు, అప్పలరాజు పాల్గొన్నారు.

రూ.30 లక్షల విలువైన పురుగు మందుల స్వాధీనం

పిడుగురాళ్ల, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): బిల్లులు లేకుండా కార్గో పార్శిల్ సర్వీస్ ద్వారా సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్న పురుగు మందుల బాక్స్‌లను సంబంధిత కార్టేవా కంపెనీ ప్రతినిధులు శుక్రవారం గుర్తించారు. తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ నుంచి పిడుగురాళ్ల బస్టాండ్ పక్కనే ఉన్న పార్శిల్ కార్యాలయం నుంచి ఆర్టీసీ బస్టాండ్‌లోని కార్గో పార్శిల్ ద్వారా గురజాల ప్రాంతానికి తరలిస్తుండగా కార్టేవా పురుగు మందుల కంపెనీ డిస్ట్రిబ్యూటర్లు గుర్తించారు. సుమారు 6 బాక్స్‌లను స్వాధీనం చేసుకొని స్థానిక వ్యవసాయ అధికారులకు అప్పగించారు. వరిలో పిడిదోమ నివారణకు పెక్స్‌లాన్ అనే పురుగు మందును ఉపయోగిస్తారు. నిజామాబాద్ నుంచి పిడుగురాళ్లకు చేరిన పురుగు మందుల బాక్స్‌లు ఇక్కడి నుంచి గురజాల ప్రాంతానికి గుర్తుతెలియని నలుగురు పేర్లతో పార్శిల్ చేసేందుకు సిద్ధంగా ఉంచారు. స్వాధీనం చేసుకున్న పురుగు మందుల విలు సుమారు రూ.30 లక్షలు ఉంటుందని సమాచారం. పురుగు మందు అసలో..నకిలీనో.. అధికారులు తేల్చాల్సి ఉంది.

ఒక కారు.. రెండు ప్రమాదాలు

● ద్విచక్ర వాహనదారుడి మృతి


బోల్తా పడిన పత్తి లారీ, మృతుడు రామాంజనేయులు (ఫైల్)

వినుకొండటౌన్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): కారు అదుపు తప్పి ద్విచక్ర వాహనం, లారీని ఢీకొట్టిన ఘటనలో ద్విచక్ర వాహనదారుడు మృతి చెందాడు. ఈ ప్రమాదం విఠంరాజుపల్లి గ్రామ సమీపంలోని కేవీకే వెంచర్ వద్ద గురువారం రాత్రి చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. ఈపూరు మండలం కొండ్రముట్ల గ్రామానికి చెందిన పత్తి వెంకటేశ్వర్లు, పసుపులేటి సీతారామాంజనేయులు కేవీకే వెంచర్ నుంచి వినుకొండ నరసరావుపేట ప్రధాన రహదారిపైకి ప్రవేశిస్తున్నారు. వినుకొండ నుంచి నరసరావుపేట వైపు వెళ్తున్న స్కూటీపై వెళ్తున్న ఆర్ఎంపీ డాక్టర్లు ఉప్పలపాటి రామాంజనేయులు, ఉప్పలపాటి కార్తీక్‌లను వీరి కారు బలంగా ఢీకొట్టింది. ఇదే సమయంలో వినుకొండ నుంచి నరసరావుపేట వైపు వెళ్తున్న పత్తి లారీని కారు ఢీకొనడంతో కారు సినిమా తరహాలో ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. ప్రమాదంలో స్కూటీపై వెళ్తున్న రామాంజనేయులుకు రెండుకాళ్లతో పాటు తలకు బలమైన గాయాలు కావడంతో అయ్యాయి. పోలీసులు 108 వాహనం ద్వారా వినుకొండ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో అతను మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. కారులో ప్రయాణిస్తున్న వెంకటేశ్వర్లు, సీతారామాంజనేయులుకు తీవ్రగాయాలు అయ్యాయి. వెంకటేశ్వర్లును వినుకొండలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు, సీతారామాంజనేయులును గుంటూరు తరలించారు. కారు ఢీకొట్టడంతో డ్రైవర్ అదుపు చేయలేక సుమారు 30 అడుగు మేర ప్రయాణించి లారీ బోల్తా పడింది. లారీ ఆయిల్ ట్యాంక్ పగిలిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇన్‌చార్జి సీఐ బాలాజీ సమాచారం మేరకు ఫైర్ అధికారి నాగేశ్వరరావు సిబ్బంది సాయంతో ఘటన ప్రాంతానికి చేరుకొని రోడ్డు పై ఉన్న ఆయిల్‌ను శుభ్రం చేసి, రాకపోకలకు అంతరాయం లేకుండా తొలగించారు. ఎక్సకవేర్ బోల్తా పడిన లారీని అక్కడి నుంచి తొలగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పట్టణంలో భారీ చోరీ

ఇంట్లో ఎవరూ లేని సమయంలో దొంగలు తాళాలు పగలగొట్టి 25 సవర్ల బంగారంతో పాటు రూ.36వేల నగదును దోచుకెళ్లిన సంఘటన వెల్లటూరు రోడ్డులోని గుడ్‌షపర్డ్ స్కూల్ సమీపంలోని ద్వారకా నగరలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. బాణావత్ మంత్రునాయక్, భార్య మంగాబాయి, కుమార్తె పద్మాబాయితో కలిసి నెహ్రూ నగర్ తండాలో జరిగే కొలుపులకు వెళ్లారు. తాళాలు వేసిన ఇంటిని గుర్తించిన దొంగలు బీరువాలోని 25 సవర్ల బంగారం, రూ.36వేలు నగదును దోచుకెళ్లారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు మంత్రునాయక్ హుటాహుటిన ఇంటి వద్దకు చేరుకొని పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇన్‌చార్జి సీఐ బాలాజి, ఎస్ఐ సత్యనారాయణ సిబ్బంది సాయంతో క్లూస్ టీమ్ ద్వారా ప్రాథమిక ఆధారాలను సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

9 మంది గంజాయి విక్రేతల అరెస్ట్

● రూ.10 లక్షల విలువైన గంజాయి స్వాధీనం


వివరాలు వెల్లడిస్తున్న సత్తెనపల్లి డీఎస్పీ ఎం.హనుమంతరావు

నకరికల్లు, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): నకరికల్లు పోలీసులు చల్లగుండ్లలో అక్రమంగా గంజాయి రవాణా, విక్రయం చేస్తున్న 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 10 కిలోల గంజాయిని, రూ.5 వేల నగదు, సెల్‌ఫోన్లను, స్కూటీని, గంజాయి తూకం మిషన్‌ను స్వాధీనం చేసుకున్నారు. సత్తెనపల్లి డీఎస్పీ ఎం.హనుమంతరావు శుక్రవారం నకరికల్లు పోలీస్ స్టేషన్‌లో నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. మరో 8 మందిని ఈ కేసులో అరెస్టు చేయాల్సి ఉందని వారిని త్వరలోనే అరెస్టు చేస్తామని డీఎస్పీ వెల్లడించారు. చల్లగుండ్లలో అక్రమ రవాణా సమాచారంతో సత్తెనపల్లి రూరల్ సీఐ పి.కిరణ్, నకరికల్లు ఎస్ఐ కె.సతీష్ తమ పోలీసు సిబ్బందితో పెట్రోలు బంకు వద్ద అనుమానాస్పదంగా ఉన్న వ్యక్తులను గుర్తించి విచారించగా.. ఈ గంజాయి కేసు వెలుగు చూసినట్లు తెలిపారు. రాజుపాలెం మండలం గణపవరం గ్రామానికి చెందిన నర్రా హనుమంతరావు గంజాయిని కొనుగోలు చేసి చిన్న ప్యాకెట్లలో ఇక్కడ విక్రయిస్తున్నట్లు తెలిపారు. విశాఖపట్నం తాళిపేటకు చెందిన పెంటకోట శంకరరావు ఒడిశా నుంచి గంజాయి తీసుకొచ్చి సరఫరా చేస్తుంటాడని తెలిపారు. నకరికల్లుకు చెందిన కగ్గా శ్రీనివాసరావు, రాజుపాలెం మండలం పులిచింతల ఆర్ఆర్ ప్లాట్స్‌కు చెందిన కాపర్తి మల్లికార్జునరావు, బీహార్ రాష్ట్రానికి చెందిన అగయ్య వినోద్‌యాదవ్, నకరికల్లు మండలం చేజర్లకు చెందిన బాణావత్ బాలునాయక్ అలియాస్ వెంకటేశ్వర్లు, రాజుపాలెం మండలం చౌటపాపాయపాలేనికి చెందిన పాదుపాటి శ్రీనివాసరావు, ఆవుల పెద్దసాంబయ్య, కొండమోడుకు చెందిన బండారు హనుమంతరావుల వద్ద వున్న గంజాయిని, చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి ఇతర ప్రాంతాలకు వెళ్తున్నట్లు తెలిపారు. కృషి చేసిన డీఎస్పీ, సీఐ, ఎస్ఐలను ఎస్పీ బి.కృష్ణారావు అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో మాజీ సైనికుడి మృతి

బాపట్లరూరల్, అక్టోబరు3 (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో మాజీ సైనికుడు గంపాల వెంకటసుబ్బారెడ్డి గురువారం మృతి చెందాడు. కర్లపాలెం పంచాయతీ ఎం.వీరాజుపాలేనికి చెందిన ఆయన చందోలు ఎస్‌బీఐ బ్రాంచ్‌లో గార్డుగా ఉద్యోగం చేస్తున్నాడు. బైక్‌పై కర్లపాలెం నుంచి బాపట్లకు వస్తుండగా నందిరాజుతోట వద్ద జాతీయ రహదారిపై ఆటో ట్రాలీ అదుపు తప్పి ఢీకొట్టింది. దీంతో సుబ్బారెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. బాపట్ల రూరల్ పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణ ఐఆర్ఎస్ అధికారి కారులో చోరీ

తెనాలి క్రైం, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): తెనాలిలో తెలంగాణకు చెందిన ఐఆర్ఎస్ అధికారి కారులో భారీ చోరీ జరిగింది. పోలీసులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని చెంచుపేటలో ఓ ఫంక్షన్ హాల్లో జరుగుతున్న వివాహ వేడుకలో పాల్గొనేందుకు తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఐఆర్ఎస్ అధికారి శ్రీరామ్ శాంతరాజు కారులో వచ్చారు. ఫంక్షన్ హాల్ సమీపంలో కారును నిలిపి డోర్లు లాక్ చేసుకుని లోలికి వెళ్లారు. వధువరులను ఆశీర్వదించిన అనంతరం తిరిగి కారువద్దకు వచ్చారు. కారు అద్దాలు ధ్వంసం చేసి అందులో ఉంచిన బ్యాగ్ ఎత్తుకెళ్లడాన్ని గుర్తించారు. చోరీకి గురైన బ్యాగ్‌లో పాస్‌పోర్ట్‌లు, క్రెడిట్ కార్డులు, రూ.5లక్షల నగదు, 100 గ్రాముల బంగారపు వస్తువులు, మూడు ఐ ఫోన్‌లు ఉన్నాయని బాధితుడు త్రీటౌన్‌పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

ఇంకా భూమ్మీద నూకలున్నాయి..


రైలు కిందకు పడిన వృద్ధురాలు

వేమూరు, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి) : పట్టాలపై పక్కన నడుస్తున్న వృద్ధురాలిని రైలు ఢీకొన్నా.. తీవ్ర గాయాలతో బయటపడింది. రైలు కిందకెళ్లిన వృద్ధురాలిని గమనించి పైలెట్ వెంటనే రైలు ఆపారు. రైలు కింద ఉన్న వృద్ధురాలిని ప్రయాణికులు బయటకు తీసి..బోగీలో కూర్చోబెట్టారు. రైల్వే శాఖ సిబ్బంది ఆమెను చికిత్స నిమిత్తం రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ ఘటన శుక్రవారం ఉదయం మండలంలోని పెనుమర్రు రైల్వే స్టేషన్ సమీపంలో జరిగింది. కొల్లూరు మండలం బొద్దులూరుపాడు గ్రామానికి చెందిన డెబ్బై ఐదేళ్ల డొక్కు కాళికమ్మ గ్రామ శివారులో పట్టాలు దాటుతుండగా.. తెనాలి నుంచి రేపల్లె వెళుతున్న రైలు ఢీకొంది. మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న కాళికమ్మ గురువారం రాత్రి తాడిగిరిపాడులో ఉండి ఉదయాన్నే సమీపంలోని రైల్వే ట్రాక్ పక్కనే నడుస్తుండగా ఈ సంఘటన జరిగినట్లు తెలుస్తోంది. క్షతగాత్రురాలి కుటుంబ సభ్యులకు అధికారులు సమాచారం చేరవేశారు.

ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు

● కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్


ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న కలెక్టర్

బాపట్ల, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులుగా ఉండాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోదక్‌కుమార్ పేర్కొన్నారు. బాపట్ల ఫార్మసీ కళాశాలలో డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులకు 8 రోజుల శిక్షణ తరగుతులు శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడారు. రాబోయే రెండు తరాల పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులుగా ముందు శిక్షణ తీసుకొని.. పిల్లలకు నాణ్యమైన విద్యనందించాలని చెప్పారు. సమాజంలో మార్పును ఉపాధ్యాయులు మాత్రమే తీసుకురాగలరన్నారు. రాబోయేరోజుల్లో ప్రభుత్వ కార్యక్రమాలలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని కోరారు. బాపట్ల జిల్లాకు డీఎస్సీ ద్వారా 485 మంది ఉపాధ్యాయులు ఎంపికయ్యారన్నారు. సీఎం నారా చంద్రబాబునాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ ఉపాధ్యాయుల నియామకానికి శ్రద్ధ తీసుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఓ ఎస్.పురుషోత్తం, సమగ్రశిక్షాభియాన్‌ఏపీసీ నాగిరెడ్డి పాల్గొన్నారు.

ఏపీ టెక్స్‌టైల్స్ మిల్స్ అసోసియేషన్..

నూతన కమిటీ బాధ్యతల స్వీకరణ


మాట్లాడుతున్న సామినేని కోటేశ్వరరావు, పాల్గొన్న నూతన కమిటీ సభ్యులు

గుంటూరు(తూర్పు), అక్టోబరు3(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ టెక్స్‌టైల్స్ మిల్స్ అసోసియేషన్ రాష్ట్ర నూతన కార్యవర్గ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం గుంటూరు లక్ష్మీపురంలో అసోసియేషన్ కార్యాలయంలో జరిగింది. నూతన అధ్యక్షుడు సామినేని కోటేశ్వరరావు మాట్లాడుతూ అమెరికా సుంకాలతో టెక్స్‌టైల్స్ పరిశ్రమ తీవ్రంగా నష్టపోతుందన్నారు. మరోవైపు సబ్సిడీలు విడుదల చేయకపోవడంతో కఠినమైన ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నామని తెలిపారు. ప్రభుత్వం వాగ్దానం చేసిన విధంగా రూ.900 కోట్ల సబ్సిడీని దశల వారీగా గాకుండా ఏక మొత్తంగా విడుదల చేయాలన్నారు. విద్యుత్ బిల్లుపై యూనిట్‌కు రూ.2 రాయితీ అందించాలన్నారు. యూనిట్‌కు రూపాయి పెంచాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వాయిదా వేయాలని కోరారు. త్వరలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిసి సమస్యలను వివరిస్తామని తెలిపారు. అధ్యక్షుడిగా సామినేని కోటేశ్వరరావు, గౌరవాధ్యక్షుడు పి.కోటీరావు, గౌరవ సలహాదారు రఘురామిరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎంపీ సత్యనారాయణ, రమేష్‌రాజు, బొర్రా ఉమామహేశ్వరరావు, చలపతిరావు, 12 మంది డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.20 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	128, 137, 148
చికెన్ విత్ స్కిన్(కిలో)	240.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	250.00

9,599 మిర్చి టిక్కీల విక్రయం

గుంటూరు, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): దసరా సెలవుల నేపథ్యంలో శుక్రవారం మిర్చి యార్డుకు కేవలం 9,005 మిర్చి టిక్కీలు విక్రయానికి వచ్చాయి. ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 9,599 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎ.చంద్రిక తెలిపారు. యార్డు ఆవరణలో 4,121 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఆర్మూరు	9800	12000
334	10500	14200	ఏసీ కామన్ వెరైటీ		
నెంబరు. 5	10000	14000	334	10500	14400
273	--	---	నెంబరు. 5	10000	14000
341	10000	14800	273	----	----
4884	----	----	341	10000	14800
సూపర్ 10	----	---	4884	---	---
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	14800	తేజ	10000	14700
షార్క్-1	-----	----	బ్యాడిగి	10000	15000
బ్యాడిగి	10000	14800	దేవనూరు డీలక్స్	---	---
దేవనూరు డీలక్స్	10000	15000	తాలుకాయలు	5000	7000

పాడి రైతుల శ్రేయస్సే టీడీపీ ధ్యేయం

రెంటచింతల, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయం తరువాత పశుపోషణే జీవనాధారంగా మారిన వారి కుటుంబాల శ్రేయస్సును పెంపొందించడమే టీడీపీ ధ్యేయమని మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు సుమంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎర్రపాలెంలో గోకులం షెడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. మండలానికి 25 గోకులం షెడ్లు మంజూరయ్యాయని అందులో రెంటచింతల టౌన్‌కు 5 కేటాయించగా మిగతా పది గ్రామాలకు 20 మంజూరవ్వగా నిర్మాణం నిమిత్తం రూ.2 లక్షల 30వేలు కేటాయించినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ మాజీ చైర్మన్ బి.రామకృష్ణ, మల్లయ్య యాదవ్, ఉపాధి హామి, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఆటోల ర్యాలీ

పిడుగురాళ్ల, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): ఆటో డ్రైవర్ల సేవా పథకంలో భాగంగా శనివారం ఆటో డ్రైవర్లకు లబ్ధి చేకూర్చే విధంగా రూ. 15 వేలు జమచేయనున్న సందర్భంగా పిడుగురాళ్లలో నేడు ఆటోలతో భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పట్టణ అధ్యక్షుడు పిల్లి చెన్నారావు, పాండురంగ శ్రీనులు తెలిపారు.

టీడీపీ, వైసీపీ వర్గీయుల ఘర్షణ

మాచర్ల, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): టీడీపీ, వైసీపీ వర్గీయులు ఘర్షణ పడి ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్న సంఘటన గురువారం రాత్రి మాచర్ల పట్టణంలో జరిగింది. పట్టణంలోని 23వ వార్డు వీరభద్రస్వామి దేవాలయం వద్ద దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహాన్ని గురువారం రాత్రి ఊరేగించి నిమజ్జనం చేసి తిరిగి వస్తుండగా మద్యం మత్తులో ఉన్న టీడీపీ, వైసీపీ వర్గీయులు ఘర్షణ పడ్డారు. ఒకరినొకరు దుర్భాషలాడుకుంటూ కర్రలతో దాడులు చేసుకున్నారు. ఈ దాడిలో టీడీపీకి చెందిన వీర్ల పవన్‌తోపాటు మరికొంత మందికి, వైసీపీకి చెందిన తిక్కా కోటేశ్వరరావు, మున్నా మురళితోపాటు మరికొంత మందికి గాయాలయ్యాయి. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు శుక్రవారం పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం అమ్ముతున్న ముగ్గురిపై కేసు

అమరావతి, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): గాంధీజయంతి రోజున మద్యం అమ్ముతున్న ముగ్గురిని పెదకూరపాడు ఎక్సైజ్ అధికారులు పట్టుకుని కేసులు నమోదు చేశారు. సీఐ వి.శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు ఉంగుటూరు గ్రామానికి చెందిన కంతేటి బ్రహ్మం, దిడుగు గ్రామానికి చెందిన మాగులూరి వీరయ్య, లింగాపురం గ్రామానికి చెందిన దూదేకుల చందుల వద్ద 59క్వార్టర్ బాటిల్స్‌ను పట్టుకుని కేసు నమోదు చేశారు. బ్రహ్మంకు చెందిన కారును స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు. సీఐ వెంట ఎస్ఐ డి.పీరు హుసేన్, సిబ్బంది బి.రవికుమార్, కె.వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావులు ఉన్నారు.

తాగునీటి బోరు ప్రారంభం

వెల్దుర్తి, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని హనుమాపురంతండాలో నూతనంగా ఏర్పాటు చేసిన తాగునీటి బోరును శుక్రవారం తెలుగుయువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కుర్రి శివారెడ్డి స్విచ్చాన్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దిర్శినాల శ్రీనివాసరెడ్డి, లక్ష్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

రీసర్వేకి రైతులు సహకరించాలి

పెదకూరపాడు, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): పెదకూరపాడులో శనివారం నుంచి జరిగే రీసర్వేకి రైతులు సహకరించాలని తహసీల్దార్ నీలి ధనలక్ష్మి కోరారు. పెదకూరపాడులోని పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం సాయంత్రం గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య, మాజీ అధ్యక్షుడు అర్తిమల రమేష్, డీసీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, టీడీపీ మండల నేతలు షేక్ ముంతాజ్, వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడకు తరలివెళ్లిన భవానీ భక్తులు

విజయపురిసౌత్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): కనకదుర్గ అమ్మవారి మాల ధరించిన 28 మంది భవానీ భక్తులు గురువారం విజయపురిసౌత్ నుంచి విజయవాడకు తరలివెళ్లారు. 11 రోజులపాటు భవానీ మాల ధరించి భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించారు. మాల విరమణకు ప్రత్యేక వాహనాల్లో విజయవాడకు తరలివెళ్లారు.

గోకులం నిర్మాణానికి భూమిపూజ

సత్తెనపల్లి(రూరల్) అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): పల్లెపండుగ 2.0లో బాగంగా మండలంలోని నందిగామలో గోకులం నిర్మాణానికి గురువారం భూమిపూజ చేశారు. మండలంలో మొత్తం 32 గోకులం షెడ్ల నిర్మాణానికి ఆమోదం లభించిందని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో బీవీ నారాయణ తెలిపారు. టీడీపీ గ్రామ నాయకులు, పెద్దలు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

రూ2. 21లక్షలు పలికిన అమ్మవారి రూపు



అమ్మవారి రూపు, నెక్లెస్‌లను వేలంలో పాడుకున్న వారికి అందజేస్తున్న నిర్వాహకులు

క్రోసూరు, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా తొమ్మిది రోజుల పాటు అమ్మవారి వద్ద ఉంచిన రూపు చివరి రోజు వేలం వేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు కూరపాటి లక్ష్మీనారాయణ రెండు లక్షల 21 వేల రూపాయలకు అమ్మవారి రూపును దక్కించుకున్నారు.

దశాబ్దాలుగా పడకేసిన మౌలిక వసతులకు మోక్షం

- రూ.1.35 కోట్లతో పనులకు శ్రీకారం
- పరిశీలించిన ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి



సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

వెల్దుర్తి, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): వెల్దుర్తిలో దశాబ్దాలుగా పడకేసిన మౌలిక వసతులకు కూటమి ప్రభుత్వంలో మోక్షం లభిస్తోంది. దాదాపు రూ.1.35 కోట్లు నిధులు మంజూరు కావడంతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పొలం బాటల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. చెంచుకాలనీలో సీసీ రోడ్లకు రూ.20 లక్షలు, సీసీ రోడ్లకు రూ.65 లక్షలు, నడిమి డొంక పొలం బాటకు రూ.15 లక్షలు, గొట్టిపాళ్ల డొంక పొలం బాటకు రూ.25 లక్షలు నిధులతో ప్రారంభమైన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శుక్రవారం పరిశీలించారు. పొలం బాటలను కలియతిరిగి గుత్తేదారులకు పలు సూచనలు చేశారు. ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి వెంట జూలకంటి చిరంజీవిరెడ్డి, వెంకటరెడ్డి, నాగార్జునరెడ్డి, అక్కిరెడ్డి, కేసిరెడ్డి హనిమిరెడ్డి తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వెల్దుర్తి, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ పరిధిలో అనారోగ్యంతో బాధపడుతూ సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి వెల్దుర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. మొత్తం 66 మందికి గాను రూ.47.72 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు అనారోగ్యంతో ఇబ్బందులు పడకూడదని సీఎం చంద్రబాబు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిత్యం శ్రమించే సీఎం చంద్రబాబుకు మనమంతా అండగా నిలవాలన్నారు.

ఆటో డ్రైవర్లకు అండగా కూటమి

మాచర్ల, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): వాహనమిత్ర ద్వారా రాష్ట్రంలోని 2.90 లక్షల మంది ఆటో డ్రైవర్లకు కూటమి అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి అన్నారు. వాహన మిత్ర నగదు జమ నేపథ్యంలో మాచర్ల నియోజకవర్గంలో ఆటో డ్రైవర్ల ఆధ్వర్యాన భారీ ఆటో ర్యాలీ శనివారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని రింగురోడ్డు నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు జరుగుతుందన్నారు. అనంతరం మానుకొండ కల్యాణ మండపంలో ఆటో డ్రైవర్లతో సమావేశం నిర్వహిస్తామన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబానికి రుణపడి ఉంటా

- చెన్నాయపాలెం గ్రామ రుణం తీర్చుకుంటా
- కమ్మ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ బ్రహ్మం చౌదరి



బ్రహ్మం చౌదరిని పూలమాలలతో సన్మానిస్తున్న టీడీపీ నేతలు

మాచవరం, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, నారా లోకేశ్ చేపట్టిన కార్యక్రమాల్లో చురుగా పాల్గొని ఈ స్థాయికి చేరుకున్నానని.. చంద్రబాబునాయుడు కుటుంబానికి తాను రుణపడి ఉంటానని కమ్మ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరి స్పష్టం చేశారు. కార్పొరేషన్ చైర్మన్ అయిన తరువాతన మొట్టమొదటి సారిగా తన సొంత గ్రామమైన మాచవరం మండలం చెన్నాయపాలెంకు గురువారం చేరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అజయ్ యూత్ కమిటీ సభ్యులు బ్రహ్మం చౌదరికి గజమాలతో ఘన స్వాగతం పలికారు. గ్రామం వెలుపల నుంచి సభా ప్రాంగణం వరకు డీజే చప్పుళ్లతో పూలవర్షం కురిపిస్తూ, మహిళలు హారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. పలు దేవాలయాల్లో బ్రహ్మం చౌదరి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బండ్ల నరసింహారావు అధ్యక్షతన జరిగిన సభలో బ్రహ్మం చౌదరి మాట్లాడుతూ మొట్టమొదటగా చంద్రబాబునాయుడు బాబ్లీ ప్రాజెక్టు విషయంలో తీసుకున్న చొరవ చూసి చలించిపోయానని, అప్పటి నుంచి టీడీపీలో చేరి పార్టీ అభివృద్ధికి కృషి చేశానన్నారు. రాజకీయాల్లోకి డబ్బు సంపాదించుకోవడానికి రాలేదని స్పష్టం చేశారు. మేడికొండూరు గ్రామానికి చెందిన జ్యోతి అనే అంధురాలు తన కుమారుడితో భిక్షాటన చేయిస్తూ చదివించుకుంటూ పొట్ట పోసుకుంటున్న విషయం ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రచురితమైందని, ఈ విషయాన్ని మంత్రి లోకేశ్ దృష్టికి తీసుకెళ్లి అంధురాలు జ్యోతికి గృహం, పింఛన్ మంజూరు చేయించడం జరిగిందని, ఆమె కుమారుడికి స్కూల్ ఫీజు కూడా దగ్గరుండి చెల్లించామన్నారు. వారం రోజుల్లో సుమారు రూ.20 లక్షల విరాళాలు సేకరించి జ్యోతికి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నేతలు, కార్యకర్తలు, అజయ్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా దేవీ నవరాత్రులు



కారంపూడిలో స్వర్ణాంగ రజిత కవచ స్వర్ణ కిరీటధారిణిగా దర్శనమిస్తున్న శ్రీవాసవీ అమ్మవారు



రాజరాజేశ్వరిదేవి అలంకరణలో నకరికల్లు మండలం నర్సింగపాడులోని గంగా అన్నపూర్ణాదేవి



పిడుగురాళ్లలో పుష్పశయ్య అలంకరణలో వాసవీ అమ్మవారు



అమరేశ్వరాలయంలో జమ్మిచెట్టు వద్ద పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

దేవీశరన్నవరాత్రుల్లో భాగంగా అమ్మవార్లను వివిధ రూపాల్లో అలంకరించారు. అమ్మవారి ఆలయాల్లో దసరా పండుగను పురస్కరించుకొని విశేష పూజలు నిర్వహించారు. జమ్మిచెట్టు వద్ద శమీపూజ చేశారు. గురువారం రాత్రి నాగార్జున సాగర్ జలాశయంలో తెప్పోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

నాగార్జున కొండపై పర్యాటకుల సందడి

విజయపురిసౌత్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున కొండకు శుక్రవారం పర్యాటకులు పోటెత్తారు. కొండపై గల మ్యూజియంలోని బుద్ధుని ప్రతిమలు, రాతి పనిముట్లు, మట్టికుండలు, 9 అడుగుల బుద్ధుని పాలరాతి విగ్రహం సందర్శించారు. ఎత్తిపోతల జలపాతం అందాలను తిలకించారు. లాంచీల ద్వారా రూ.92,400 ఆదాయం పర్యాటక శాఖకు సమకూరినట్లు లాంచీ యూనిట్ అధికారులు తెలిపారు.

విద్యార్థులకు ట్యాప్‌ట్యాప్‌లు, చెక్కుల పంపిణీ

అచ్చంపేట అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం స్నేహ హస్తాలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇద్దరు విద్యార్థులకు ట్యాప్ ట్యాప్‌లతో పాటు చెక్కులను తహసీల్దార్ ఎస్ చంద్రశేఖర్ ద్వారా అందించారు. ఎంపీపీ భుక్యా స్వర్ణమ్మ, రమేష్ వీటిని విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో మన్నెం భద్రయ్య, ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గుదలపై ప్రజల హర్షం : ఎమ్మెల్యే ప్రవీణ్



జీఎస్టీ సేవింగ్స్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

అచ్చంపేట అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): ఎన్డీయే ప్రభుత్వం రైతులకు వ్యవసాయ యంత్రాలపై జీఎస్టీ 12శాతం నుంచి 5 శాతానికి తగ్గించడంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. శుక్రవారం అచ్చంపేటలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో బాగంగా ట్రాక్టర్ల ర్యాలీలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రవీణ్ మాట్లాడుతూ ట్రాక్టర్లు వ్యవసాయ పరికరాలు నిత్యావసర వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలపై జీఎస్టీ తగ్గడంతో అన్నదాతలకు ఊరట లభిస్తుందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం, ఎంపీపీ భుక్యా స్వర్ణమ్మ, రమేష్, ఏవో పి.వెంకటేశ్వర్లు, బాపిరాజు, వెనిగండ్ల కోటయ్య, కొప్పురావూరి కోటేశ్వరరావు, జువ్వా రామారావు, మొక్కపాటి గిరిబాబు, కోట్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సంజీవని ఆస్పత్రి ప్రారంభం

అచ్చంపేటలో వాగొడ్డు సెంటర్‌లో సంజీవనీ కన్సల్టింగ్ క్లినిక్‌ను ఎమ్మెల్యే ప్రవీణ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి డాక్టర్ సోడిశెట్టి తేజశివకుమార్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

అమెరికాలో డాక్టర్ కోడెల శివరాం పర్యటన



అమెరికాలోని కన్నెక్టికట్ నగరంలో తెలుగు అసోషియేషన్ సభ్యులతో టీడీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరాం

సత్తెనపల్లి అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): అమెరికాలోని కనెటికట్ నగరంలో టీడీపీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరాం గురువారం తెలుగు అసోషియేషన్ సభ్యులతో అక్కడ మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ డాకర్ కోడెల శివప్రసాదరావు చిత్రపటాలకు ఎన్ఆర్ఐలతో కలిసి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పర్చూరి ధరణి, విశ్వనాద్, రమణయ్య, యోగేష్, తేజ వెంకట్, ప్రశాంత్, శుబ్రమణ్వేర సుబ్బారావు, ప్రసాదు, బాలు, హేమంత్, వెంకట్ సతీష్, ఎన్ఆర్ఐ సభ్యులు పాల్గొన్నారు.

వెంకయ్యచౌదరికి అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే పరామర్శ



వెంకయ్యచౌదరిని పరామర్శిస్తున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి

విజయపురిసౌత్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): టీటీడీ అదనపు ఈవో చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి తండ్రి చలమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్ మాచర్ల మండలం బెల్లంకొండవారిపాలెంలోని వెంకయ్యచౌదరి స్వగృహానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం చలమయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు యాగంటి మల్లికార్జునరావు, పంగులూరి అంజయ్య, కజ్జం సైదయ్య, జల్లెల కొండలు, రామిశెట్టి సైదారావు, చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపాలెంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

బెల్లంకొండ, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నాగిరెడ్డిపాలెం గ్రామంలో గురువారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంచి నీటి వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల కోర్ కమిటీ సభ్యులు వెన్నా సీతారామిరెడ్డి హాజరై వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దాహాన్ని తీర్చేందుకు వాటర్ ప్లాంట్ చాలా ఉపయోగంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ టీ కిచ్చారెడ్డి, శ్రీనివాసరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు వీరారెడ్డి, బద్దూ సుబ్బారెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ తగ్గింపుపై కన్నా ముమ్మర ప్రచారం



జీఎస్టీతగ్గింపుపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): జీఎస్టీ తగ్గింపుతో ప్రజల తలసరి ఆదాయం మెరుగుపడుతుదని ఎమ్మెల్యే కన్నాలక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం జీఎస్టీ తగ్గింపుపై పట్టణంలోని గడియారస్తంభం సెంటర్లో కూటమినేతలతో కలసి ఆయన వాణిజ్య దుకాణాల్లోకి వెళ్లి వ్యాపారులకు, వినియోగదారులకు అవగాహన కల్పించారు. జీఎస్టీ కరపత్రాలను షాపుషాపుకు తిరిగి పంపిణీ చేశారు. ఆయనవెంట దరువూరి నాగేశ్వరరావు, చౌటాశ్రీనివాసరావు, మస్తాన్ వలీ, బూదులవెంకటకోటయ్య, నూరుబాషా జానీబాబు, కట్టాశంకరరావు, ఎం .రవిచంద్ర, మున్సిపల్ కమిషనర్ ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

● మాచవరం మండలంలోని కొత్తపాలెం గ్రామంలో శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యాన ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు.

జీఎస్టీ తగ్గింపుతో ప్రతి కుటుంబానికి ఆదాయం

● వాణిజ్యపన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ పి.నారాయణ శాస్త్రి

పిడుగురాళ్ల, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయంతో ప్రతి కుటుంబానికి నెలసరి సుమారు 3 నుంచి 5 వేల రూపాయల ఆదాయం లభిస్తుందని వాణిజ్యపన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ పి.నారాయణ శాస్త్రి తెలిపారు. శుక్రవారం లైమ్ అసోసియేషన్ కార్యాలయంలో వ్యాపారులతో జీఎస్టీ తగ్గింపుతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లైమ్ అసోసియేషన్ అధ్యక్షుడు కోట హరి, చందోలు రామకృష్ణారావు, మల్లెల ఆదినారాయణ, జూలకంటి సుబ్రహ్మణ్యం, తదితర వ్యాపారులు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

● దాచేపల్లి, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): జీఎస్టీ తగ్గింపుతో వ్యవసాయ రంగానికి, మరీ ముఖ్యంగా ట్రాక్టర్ సామాన్లకు ధరలు తగ్గాయని ప్రజలకు తెలియజేస్తూ వ్యవసాయ శాఖ ఆధ్వర్యాన శుక్రవారం ట్రాక్టర్లతో భారీ ర్యాలీ, ప్లకార్డులతో దాచేపల్లి నగర పంచాయతీలో ర్యాలీ జరిపారు.

● రెంటచింతలలోని వ్యవసాయశాఖ ఏవో కె.లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ట్రాక్టర్లతో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ మండల మాజీ ఉపాధ్యక్షుడు జి.సుమంత్‌రెడ్డి, జీఎస్టీ ఏఈవో పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

● మాచర్ల మండలంలోని కంభంపాడు రైతు సేవాకేంద్రంలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ ఏవో పాపకుమారి రైతులకు అవగాహన కల్పించారు.

● బెల్లంకొండ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీ తగ్గించటం వల్ల పేదల కుటుంబాల్లో ఆనందం వ్యక్తమవుతుందని గుంటూరు మిర్చి యార్డు మాజీ చైర్మన్ వెన్నా సాంబశివారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో జీఎస్టీ తగ్గింపుపై బెల్లంకొండలో భారీ ర్యాలీ నిర్వహించారు.

● ముప్పాళ్ళ మండలంలోని మాదల గ్రామంలో తగ్గిన జీఎస్‌టీపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అదికారి జగ్గారావు, ఏడీఏ రవికుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు బత్తుల నాగేశ్వరరావు, ఏవో తదితరులు పాల్గొన్నారు.

● నకరికల్లు: చీమలమర్రి గ్రామంలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కరపత్రాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నర్రా మమత, పిడుగురాళ్ల ఏడీఏ శ్రీకృష్ణదేవరాయలు తదితరులు పాల్గొన్నారు.

● పెదకూరపాడు మండలంలోని 75 తాళ్లూరులో జీఎస్టీ స్లాబ్ రేట్లపై తీసుకొచ్చిన తగ్గింపుపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. టీడీపీ మండల అధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



బీజాపూర్ జిల్లాలో లొంగిపోయిన మావోయిస్టులు

ఛత్తీస్‌గఢ్‌లో ఇద్దరు గిరిజనుల హత్య

- మావోయిస్టుల ఘాతుకం.. బీజాపూర్ జిల్లాలో లొంగిపోయిన
- 103మంది మావోయిస్టులు

చర్ల, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, సుకుమా జిలాల్లో మావోయిస్టులు ఇద్దరు గిరిజనులను హత్య చేశారు. బీజాపూర్ జిల్లా పూజారి కాంకేర్ గ్రామానికి చెందిన మడకం భీమా(45)ను మావోయిస్టులు గురువారం అతని ఇంటి ఆవరణలోనే దారుణంగా కత్తులతో పొడిచి చంపేశారు. భీమా 2018లో తెలంగాణలోకి వెళ్లిపోయి, ములుగు జిల్లాలో ఓ ఎస్ఐతో కలిసి పని చేశాడని, గ్రామంలో పోలీస్ క్యాంప్ పెట్టిన తరువాత తిరిగి వచ్చి, ప్రజలను బెదిరిస్తూ, రూ.లక్షలు దోచుకుంటున్నాడని, భూములు ఆక్రమిస్తున్నాడని అందుకే హత్య చేశామని మావోయిస్టులు ఓ లేఖలో పేర్కొన్నారు. అలాగే సుకుమా జిల్లా కిష్టారం అడవుల్లో ఓ గిరిజనుడిని మావోయిస్టులు హతమార్చారు. ఇదిలా ఉంటే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం గంగలూరు అడవుల్లో గురువారం సాయంత్రం ఎన్‌కౌంటర్ జరిగింది. ఒక మావోయిస్టు చనిపోయాడు. మరోవైపు, బీజాపూర్ జిల్లా పోలీసులు ఎదుట గురువారం 103 మంది మావోయిస్టు పార్టీ సభ్యులు లొంగిపోయారు. వీరిలో 22 మంది మహిళలున్నారు. లొంగి పోయిన వారిలో 47మందిపై మొత్తం కలిపి రూ.1.06కోట్ల రివార్డులున్నట్టు ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు 421మంది మావోయిస్టులు అరెస్టయ్యారని, 410 మంది లొంగి పోయారని, 137 మంది ఎన్‌కౌంటర్లలో మృతి చెందారని వెల్లడించారు.

అసభ్య పోస్టుల కేసులో అంజద్ బాషా పీఏ అరెస్టు

- కడప కోర్టులో హాజరు.. బెయిల్ మంజూరు

కడప క్రైం, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): కడప ఎమ్మెల్యే ఆర్.మాధవిపై అసభ్య పదజాలంతో ఉన్న వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసిన కేసులో మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషా పీఏ షేక్ మహ్మద్‌ఖాజాను పోలీసులు అరెస్టు చేశారు. గురువారం అతన్ని కడప ఎక్సైజ్ కోర్టులో హాజరు పరచగా.. సొంత పూచీకత్తుపై అతనికి కోర్టు బెయిలు మంజూరు చేసింది. ఆ వివరాలను కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు, వన్‌టౌన్ సీఐ రామకృష్ణ విలేకరులకు వివరించారు. కడప అక్కర్ వీధికి చెందిన షేక్ మహ్మద్ ఖాజా మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషాకు పీఏగా పనిచేస్తున్నాడు. 2024 ఎన్నికల సమయంలో ప్రస్తుత కడప ఎమ్మెల్యే మాధవి, ఆమె భర్త శ్రీనివాసరెడ్డిపై కడప అలంఖాన్‌పల్లెకు చెందిన విజయలక్ష్మి అసభ్యకరంగా మాట్లాడారు. ఆ వీడియోను అంజద్‌బాషా అతని సోదరుడు అహ్మద్‌బాషా ప్రోద్బలంతో సోషల్ మీడియాలో షేక్ మహ్మద్‌ఖాజా పోస్టు చేశాడు. ఈ వీడియో వైరల్ కావడంతో టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ఫిర్యాదు మేరకు అంజద్‌బాషా, అహ్మద్‌బాషా, షేక్ మహ్మద్‌ఖాజాలపై కేసు నమోదు చేశారు. షేక్ మహ్మద్ ఖాజాను బుధవారం హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్నారు. గురువారం కోర్టులో హజరు పరిచారు. ఎవరైనా సోషల్ మీడియాలో అసభ్యకరమైన వీడియోలు పోస్టు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

'సిట్' ముందు హాజరైన మిథున్‌రెడ్డి

విజయవాడ, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): మద్యం కుంభకోణంలో నిందితుడిగా ఉన్న రాజంపేట ఎంపీ పీవీ మిథున్‌రెడ్డి విజయవాడలోని సిట్ అధికారుల ముందు శుక్రవారం హాజరయ్యారు. ప్రతి సోమవారం, శుక్రవారం సిట్ అధికారుల ముందు హాజరవ్వాలని కోర్టు బెయిల్ ఉత్తర్వుల్లో షరతు విధించింది. దాని ప్రకారం మిథున్‌రెడ్డి సిట్ కార్యాలయానికి వచ్చి పుస్తకాల్లో సంతకం చేశారు. ఇటీవలే ఆయనకు కోర్టు బెయిల్ మంజూరు చేయడంతో రాజమహేంద్రవరం కేంద్ర కారాగారం నుంచి విడుదలైన విషయం తెలిసిందే.



సర్జరీ సిస్టమ్‌ను ప్రారంభిస్తున్న సత్యసాయి సెంట్రల్ ట్రస్టు సభ్యుడు చక్రవర్తి, పక్కన సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ తదితరులు

'సత్యసాయి' ఆస్పత్రిలో రోబోటిక్ సర్జరీ సేవలు

- గుండె, యూరాలజీ విభాగంలో అందుబాటులోకి సేవలు

పుట్టపర్తి రూరల్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): శ్రీసత్యసాయి జిల్లా పుట్టపర్తిలోని సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో అత్యాధునికి రోబోటిక్ సర్జరీ సేవలు అందుబాటులోకి వచ్చాయి. రూ.8 కోట్ల విలువైన అత్యాధునిక రోబోటిక్ సర్జరీ వ్యవస్థను సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, సభ్యుడు చక్రవర్తి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రత్నాకర్ మాట్లాడుతూ, భగవాన్ సత్యసాయి ధ్యేయమైన విలువలు, కరుణ, ప్రేమతో కూడిన అత్యాధునిక వైద్యాన్ని ఉచితంగా అందుబాటులోకి తెచ్చామన్నారు. ఎస్ఎస్ ఇన్నొవేషన్స్ అనే భారతీయ సంస్థ ప్రపంచ స్థాయి ప్రమాణాలకు తగ్గట్లు ఈ రోబోటిక్ శస్త్ర చికిత్స వ్యవస్థను అభివృద్ధి చేసిందన్నారు. ఈ వ్యవస్థతో శరీరంలోని సున్నితమైన ప్రాంతాలకు కూడా అత్యంత కచ్చితత్వంతో, సంక్లిష్టమైన శస్త్ర చికిత్సలను సులభతరంగా చేయవచ్చని వెల్లడించారు. రోబోటిక్ సర్జరీకి రూ.లక్షలు ఖర్చు అవుతుందని, కానీ సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో పూర్తి ఉచితంగా అందుతుందని స్పష్టం చేశారు.



రోబోటిక్ సర్జరీ యంత్రాలు

ములకలచెరువు కేంద్రంగా
నకిలీ మద్యం తయారీ

- రూ.1.75 కోట్ల విలువైన నకిలీ మద్యం స్వాధీనం
- స్పిరిట్, బాటిళ్లు, పరికరాలు సీజ్.. 9 మంది అరెస్టు



నకిలీ మద్యాన్ని తయారు చేస్తున్న దృశ్యం.. స్వాధీనం చేసుకున్న నకిలీ మద్యం బాక్సులు

రాయచోటి, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): అన్నమయ్య జిల్లా ములకలచెరువులో శుక్రవారం ఎక్సైజ్ అధికారులు దాడులు జరిపి రూ.1.75కోట్ల విలువైన నకిలీ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కడప ప్రొహిబిషన్, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి అధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి. అనంతరం ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. విజయవాడకు చెందిన జనార్దన్‌రావు, ఆయన అనుచరుడు రాజు ములకలచెరువుకు సమీపంలోని కనుగొండ ఆర్చి సమీపంలో ఉన్న పాత డాబాను అద్దెకు తీసుకుని నకిలీ మద్యం తయారు చేస్తున్నారు. ఈ మద్యాన్ని వాహనం ద్వారా తంబళ్లపల్లె నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వ ధర కంటే తక్కువకే ఇస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పలు ప్రభుత్వ మద్యం షాపులకు కూడా ఈ మద్యాన్ని సరఫరా చేస్తున్నారు. ఇటీవల జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పెద్దతిప్ప సముద్రం మండలంలో తనిఖీలు నిర్వహిస్తూ.. నకిలీ మద్యం తీసుకెళ్తున్న వాహనాన్ని నిలిపారు. బాటిళ్ల మీద ఉన్న లేబుల్‌ను స్కాన్ చేశారు. అయితే స్కాన్ కాకపోవడంతో అనుమానం వచ్చి విషయాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ వ్యవహారంపై ఎక్సైజ్ డైరెక్టర్ రాహుల్ దేవ్‌కు ఫిర్యాదులు అందడంతో అధికారులు గత నాలుగు రోజులుగా నిఘా ఉంచి శుక్రవారం ఈ దాడులు చేశారు. 15 వేల నకిలీ మద్యం బాటిళ్లు, 1050 లీటర్ల స్పిరిట్ క్యాన్లు, 1500 లీటర్ల బ్లెండ్(తయారైన నకిలీ మద్యం), 10 వేల ఖాళీ మద్యం బాటిళ్లు, 4 వేల మద్యం సీసా మూతలు.. స్టిక్కర్లు, మద్యం బాటిళ్లు తయారు చేసే పరికరాలు, ఇతర సామగ్రి, నకిలీ మద్యం సరఫరా చేసే వాహనాన్ని సీజ్ చేశారు. తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరికి చెందిన మరిమారన్, తిరుపత్తూరుకు చెందిన సురేశ్, సూర్య, అనందన్, ఒడిశా రాష్ట్రం బ్రహ్మపూర్‌కు చెందిన ఆనంద్ దాస్, మిథున్, విశాఖపట్నానికి చెందిన సయ్యద్ అలీ, వాహన డ్రైవర్ బాలరాజు, నకిలీ మద్యం కలిగి ఉన్న బెల్ట్ షాపు నిర్వాహకుడు రంగసముద్రానికి చెందిన నాగరాజు, పెద్దతిప్ప సముద్రంలోని మద్యం దుకాణ నిర్వాహకుడు టీడీపీ నేత కట్టా సురేంద్రనాయుడును అరెస్టు చేశారు. విజయవాడకు చెందిన జనార్దన్‌రావు, అతని అనుచరుడు రాజు, ములకలచెరువులోని రాక్‌స్టార్ ప్రభుత్వ మద్యం దుకాణ నిర్వాహకుడు రాజేశ్ తదితరులపైనా కేసు నమోదు చేశారు.



సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి

నిందితుల్లో తంబళ్లపల్లె టీడీపీ ఇన్‌చార్జి పీఏ

రాజేశ్ తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి పీఏగా పనిచేస్తున్నారు. ఇతని పేరుతో ఉన్న వాహనం ద్వారానే నకిలీ మద్యం సరఫరా చేస్తున్నారు. దీనిపై సర్వత్రా చర్చ జరుగుతోంది. ఈ నకిలీ మద్యం తయారీ వెనుక తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ముఖ్య నాయకుల సమీప బంధువుల ప్రమేయం ఉన్నట్టు ప్రచారం జరుగుతోంది. ఈ నకిలీ మద్యం తయారీలో జిల్లాలోని పలువురు టీడీపీ నాయకుల హస్తం ఉన్నట్టు కూడా ఆరోపణలు వినిస్తున్నాయి. నియోజకవర్గంలోని పలు బెల్ట్‌షాపులు, ప్రభుత్వ మద్యం దుకాణాల్లోనూ ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు.

గ్యాంగ్ రేప్ కేసు నిందితులకు రిమాండ్

- గత నెల 25న చిత్తూరు సమీపంలో బాలికపై అఘాయిత్యం

చిత్తూరు అర్బన్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): ఇటీవల చిత్తూరులో ఇంటర్ విద్యార్థినిపై గ్యాంగ్ రేప్‌కు పాల్పడిన ముగ్గురు యువకులను పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను డీఎస్పీ సాయినాథ్ మీడియాకు వివరించారు. గత నెల 25వ తేదీన చిత్తూరు నగర సమీపంలో ఉన్న నీవా నగర వనం పార్కుకు వచ్చిన యువ జంటను ముగ్గురు యువకులు బెదిరించారు. బాలికపై అత్యాచారానికి పాల్పడ్డారు. ఆ జంటలోని యువకుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు 29వ తేదీన పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితులైన మహేష్, కిశోర్, హేమంత్‌ను శుక్రవారం అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. ముగ్గురు నిందితులకు పోక్సో కోర్టు ఈ నెల 16 వరకు రిమాండ్ విధించింది. నిందితుల్లో ఒకరైన మహేష్ ఓ బాలికను ఈవ్ టీజింగ్ చేసిన కేసులో నిందితుడిగా ఉన్నాడు. కిశోర్ 2022లో నగరంలోని ఓ వైన్ షాపులో పనిచేస్తుండగా అక్కడి మద్యాన్ని బ్లాక్‌లో విక్రయించాడని అతనిపై కేసు నమోదైంది. కాలక్షేపం కోసం పార్కులకు వచ్చే ప్రేమ జంటలను లక్ష్యంగా చేసుకుని వారు కలిసున్న దృశ్యాలను వీడియో తీసి వారిని బెదిరించడం.. వారి వద్ద ఉన్న నగదు, బంగారాన్ని లాక్కోవడం.. లైంగిక వేధింపులకు పాల్పడటం.. వీరి నేర ప్రవృత్తిగా పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. కాగా.. నిందితుల్ని స్థానిక డీపీవో కార్యాలయం నుంచి అర కిలో మీటరు దూరంలో ఉన్న కోర్టు వరకు బేడీలు వేసి రోడ్డుపై నడిపించుకుంటూ తీసుకెళ్లారు.

హోటల్ సిబ్బందిపై వైసీపీ నేత నాగార్జున యాదవ్ దాడి

- అల్పాహారం ఆలస్యంగా ఇచ్చారని దౌర్జన్యం
- ఇరువురికి గాయాలు.. కేసు నమోదు



హోటల్ యజమాని కొడుకు ప్రేమ్‌కుమార్



హోటల్ యజమానిపై దౌర్జన్యం చేస్తున్న వైసీపీ నాయకుడు యనమల నాగార్జునయాదవ్

సత్తెనపల్లి, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): అల్పాహారం తీసుకురావడంలో ఆలస్యం అయిందని హోటల్ యజమాని, సిబ్బందిపై వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యనమల నాగార్జున యాదవ్ అతని అనుచరులు రెచ్చిపోయారు. వారిపై దాడి చేసి గాయపర్చారు. ఈ దాడి ఘటన గురువారం రాత్రి పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని తాలూకాసెంటర్‌లో జరిగింది. రాత్రి 10 గంటల సమయంలో నాగార్జున యాదవ్ అతని అనుచరులు పట్టణంలోని గుడ్‌మార్నింగ్ హోటల్‌కు టిఫిన్ చేసేందుకు వచ్చారు. టిఫిన్ అందించడం ఆలస్యమవుతుందని నాగార్జునయాదవ్ అతని అనుచరులు గొడవకు దిగారు. హోటల్ యజమాని శేఖర్, అతని కుమారుడు ప్రేమ్‌కుమార్, వర్కర్ నాగేశ్వరరావుపై దాడి చేశారు. ఈ ఘటనలో ప్రేమ్‌కుమార్, వర్కర్‌కు గాయాలయ్యాయి. తనతో పెట్టుకుంటే అబ్బూరు ఊరు ఊరంతా కదిలొస్తుందంటూ హోటల్ యజమాని శేఖర్‌ను నాగార్జున యాదవ్ బెదిరించారు. దాడి ఘటనపై హోటల్ యజమాని శేఖర్ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

కృష్ణానదికి తగ్గిన వరద

- ఊపిరి పీల్చుకున్న తీర ప్రాంతవాసులు
- ముంపు నుంచి బయటపడ్డ గ్రామాలు
- వాణిజ్య, కూరగాయ పంటలకు తీవ్ర నష్టం
- లంక గ్రామాల్లోని రహదారులు ఛిద్రం
- పునరావాస కేంద్రాల నుంచి ఇళ్లకు ప్రజలు
- నష్టపరిహారంతో ఆదుకోవాలని ప్రభుత్వానికి వేడుకోలు



వరదకు దెబ్బతిన్న కంద పంట

రేపల్లె, కొల్లూరు, భట్టిప్రోలు, అక్టోబరు3(ఆంధ్రజ్యోతి): కృష్ణానదికి వరద తగ్గడంతో తీర ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. వరద నీటిలో నుంచి పల్లెపాలెంలు బయటపడ్డాయి. పునరావస కేంద్రాల్లోని ప్రజలు తమసామగ్రితో గృహాలకు చేరకుంటున్నారు. గృహాల్లో పేరుకుపోయిన మట్టిని తొలగించుకుంటున్నారు. 20 గృహల వరకు పూర్తిగా దెబ్బతిన్నాయి. గృహ సామగ్రి బురదమయంగా మారడంతో పల్లెపాలెం వాసులు తీవ్రనష్టం వాటిల్లిందంటూ బోరున విలపిస్తున్నారు. కూలిపోయిన గృహాల ప్రజలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

వరద నీటిలో.. కొండ చిలువలు



కొల్లూరు కరకట్ట దిగువన కొండ చిలువ

ఎగువ నుంచి వచ్చిన వరద నీటితో పాటు కొండ చిలువలు కూడా కొట్టుకు వచ్చాయి. కొల్లూరు కరకట్ట దిగువన ఆవులవారిపాలెం గ్రామానికి ట్రాక్టర్‌పై వెళ్తున్న గ్రామస్తులకు, అదే గ్రామానికి చెందిన ద్విచక్ర వాహన దారుడికి కొండ చిలువలు తారసపడ్డాయి. దీంతో ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

వరద నీటిలోనే వాణిజ్య పంటలు

కృష్ణానది ఒడ్డున ఉన్న లంక గ్రామాల్లోని వాణిజ్య పంటలు అరటి, కంద, పెండలం, పసుపుతో పాటు దోస, బెండ, దొండ, పొట్లకాయ, బీరకాయ, పచ్చిమిర్చి అలాగే ఆకుకూర తోటలు వేలాది ఎకరాలు కుళ్లిపోయి దర్శనమిస్తున్నాయి. పల్లపు ప్రాంతాల్లో నీటిలోనే పంటలు ఇంకా నానుతున్నాయి. ఎకరాకు ఇప్పటికే లక్షన్నర నుంచి రెండున్నర లక్షల రూపాయల వరకు ఆయా పెట్టుబడి పెట్టామని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. రొయ్యల చెరువులు ఎకరాకు రెండున్నర నుంచి మూడున్నర లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టామని.. రైతులు చెబుతున్నారు. వరద నీటిలో చెరువులన్నీ కొట్టుకుపోయాయని, చెరువుల్లో సామగ్రి, మోటార్లు పూర్తిగా నీటిలో నానుతున్నాయని విద్యుత్ స్తంభాలు ఎక్కడికక్కడ నేలవాలిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరద కారణంగా నష్టపోయిన గృహాలు, వాణిజ్య పంటలు, రొయ్యల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

దెబ్బతిన్న రహదారులు..

కృష్ణానది వరద ఉధృతికి లంక గ్రామాల రహదారులు కోతకు గురయ్యాయి. కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లో సాగు చేస్తున్న కంద, అరటి, పసుపు, బొప్పాయి, కూరగాయ, మినుము తదితర పంటలు వరద ముంపునకు గురై నాలుగైదు రోజులుగా నీటిలోనే ఉన్నాయి. గురువారం సాయంత్రం నుంచి కృష్ణానదిలో వరద ప్రవాహం తగ్గడంతో ముంపునకు గురైన వాణిజ్య పంటలు చాలా వరకు బయట పడ్డాయి. కొల్లూరు దోనేపూడి వద్ద పొలాలకు వెళ్లే దారిలో తారు రోడ్డు పలు చోట్ల కోతకు గురైంది. ఆవులవారిపాలెం శ్మశాన వాటిక వద్ద సిమెంట్ రోడ్డుకు ఉన్న అప్రోచ్ వరద ఉధృతికి కొట్టుకుపోయింది. దోనేపూడి నుంచి పోతార్లంకకు వెళ్లే పంచాయితీ రహదారి, జువ్వలపాలెంతో పాటు భట్టిప్రోలు మండలం పెసర్లంక, పెదలంక పరిధిలో కూడా రహదారులు వరద ఉధృతికి కోత పడ్డాయి. అధికారులు ఆయా రహదారులను పరిశీలించి రోడ్లను పునః నిర్మించాలని రైతులు కోరుతున్నారు.



తిప్పలకట్ట వద్ద వరద ఉధృతికి భారీగా కోతకు గురైన భూమి



వరద ఉధృతికి దోనేపూడి వద్ద కోతకు గురైన రహదారి



పోతార్లంక చప్టాపై తొలగని వరద నీరు



వరద ముంపు నుంచి బయటపడ్డ పెనుమూడిపల్లె పాలెం



కోతకు గురైన గొరికపూడి, పెసర్లంక రహదారి



ఓలేరు సమీపంలో వరద నీటిలో నాని కుళ్ళిపోయిన బెండతోట



బయటపడ్డ మోర్తోట ముక్తేశ్వరస్వామి

ఏఓల ప్రమోషన్‌లు.. ఇంకెప్పుడు ?!

- పదోన్నతి ఫైల్‌కు కొర్రీల మీద కొర్రీలు

(5వ పేజీ తరువాయి..)

ఇవ్వాల్సి ఉండగా, కేవలం 10 మందితో మాత్రమే జాబితా రూపొందించారు. అలా రూపొందించిన ఫైల్ ను చైర్ పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినాకు పంపటం తో ఆమె ఇదేం పద్ధతి అని అధికారులను నిలదీసినట్లు తెలుసున్నది. నిబంధనల ప్రకారం ఫైల్ సిద్ధం చేయాలని చైర్ పర్సన్ అధికారులను ఆదేశించినట్లు తెలుస్తుంది.

సీనియర్ అసిస్టెంట్ లకు ఏఓ లుగా ప్రమోషన్ లు సకాలంలో ఇస్తే ఎంపీడీఓలు అయ్యే అవకాశం ఉంది. ఎంపీ డీఓ ల ప్రమోషన్ ప్రక్రియ మల్టీ జోనల్ కు చెందినది కాబట్టి ఉమ్మడి జిల్లా లో ప్రస్తుతం ఏఓ ప్రమోషన్ కోసం ఎదురు చూస్తున్న వారికి భారీ నష్టం జరిగిందని చెప్పక తప్పదు. ఇప్పటికే మిగిలిన అన్ని జిల్లాల్లో ఏఓ ప్రమోషన్ ల ప్రక్రియ ముగిసినందున ఉమ్మడి జిల్లా లో వారు ఎంపీడీఓ లు అయ్యే అవకాశం చాలా వరకు కోల్పోయారు అని చెప్పకతప్పదు. ఎంపీ డీఓ ప్రమోషన్ కోసం సుమారు మూడేళ్ల పాటు వెనక బడినట్లే నని చెబుతున్నారు.ఇప్పటికైనా జిల్లా పరిషత్ అధికారులు స్పందించి సత్వరమే ప్రమోషన్ ఫైల్ కు మోక్షం కల్పించాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సొసైటీ బ్యాంకుల్లో భోక్తలను వదిలేది లేదు

- డీసీసీబీ చైర్మన్ మక్కెన

(5వ పేజీ తరువాయి..)

తెలిసిందన్నారు. నల్లపాడులో మిర్చి లేకున్నా ఉన్నట్లు చూపి అక్రమంగా రుణాలు పొందారని.. వీటన్నింటిపై సమగ్ర విచారణ జరుగుతుందన్నారు. వినుకొండలో నకిలీ పాస్‌బుక్‌ల భాగోతంలో అక్రమార్కులను వదిలేది లేదన్నారు. అక్రమాలను నిగ్గు తేల్చేందుకు ఇప్పటికే కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యేలు ధూళిపాళ్ళ నరేంద్ర, అమరనాథ్ వంటి నేతలతో హౌస్ కమిటీ వేసిందని గుర్తుచేశారు. త్వరలో హౌస్ కమిటీ గుంటూరు జిల్లా పర్యటనకు వస్తుందని తెలిపారు. అక్రమార్కుల నుంచి ప్రతి రూపాయిని రికవరీ చేస్తామని స్పష్టం చేశారు. డీసీసీబీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్న నాలుగు నెలల్లో క్రాప్, సీసీ, ఎల్‌టీ రుణాలు మొత్తం రూ. 500 కోట్ల అందజేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం సహకార సంఘాలను బలోపేతం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కోల్డ్ స్టోరేజ్‌లను, గొడౌన్‌లను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. పల్నాడు శావల్యాపురం పెట్రోల్ బంకులు ఇప్పటికే ఏర్పాటుచేయగా.. ఈపూరులో బంకు మంజూరు చేశామన్నారు. అలానే మెడికల్ షాపులు కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

తిరుగు ప్రయాణికులతో కిటకిట!

- పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్‌లు ఫుల్

గుంటూరు, సెప్టెంబరు 3(ఆంధ్రజ్యోతి): దసరా పర్వదినం ముగియటంతో స్వస్థలాలకు రాకపోకలు సాగించే ప్రయాణికులతో ఆర్టీసీ బస్టాండ్లు కిటకిట లాడాయి. గుంటూరులోని ఎన్‌టీఆర్ బస్టాండ్‌తో పాటు మంగళగిరి, పొన్నూరు, తెనాలి బస్టాండ్‌లలో శుక్రవారం ప్రయాణికుల రద్దీ పెరిగింది. విద్యా సంస్థలు పునఃప్రారంభం కావడంతో.. అందరూ సొంతూళ్లకు పయనమయ్యారు. గుంటూరు నుంచి హైదరాబాద్, చెన్నై, బెంగళూరుకు ఇప్పటికే ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు డీపీటీవో సీహెచ్ విమల తెలిపారు. విజయవాడ, మాచర్ల, బాపట్ల, తెనాలి రూట్‌లలో రద్దీ పెరిగింది. ముఖ్యంగా స్త్రీ శక్తి పథకం వర్తించే పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులలో 100 శాతం ఆక్యుపెన్సీ దాటుతున్నాయి. రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు నడుపుతామని డీపీటీవో స్పష్టం చేశారు.



బస్టాండ్‌లో ప్రయాణీకుల రద్దీ



స్వస్థలానికి వెళ్తూ..



బస్సు ఎక్కేందుకు పోటీపడుతున్న ప్రయాణికులు

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

ఘనంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ

ఈపూరు, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బొగ్గరంలో నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ గురువారం ఘనంగా జరిగింది. ప్రతిష్ఠా కార్యక్రమంలో చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లి కార్జునరావు, జనసేన నియోజక వర్గం కన్వీనర్ కే నాగశ్రీను రాయల్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.


పూజల్లో పాల్గొన్న జీవీ, మక్కెన తదితరులు

పవన్ నాయక్ మృతదేహం లభ్యం

రొంపిచర్ల: మండలంలోని చాకలి కుంట తండా సమీపంలో గుంటూరు బ్రాంచ్ కెనాల్‌లో పవన్ నాయక్ ఈ నెల రెండో తేదీన ప్రమాదవశాత్తు కాలువలో పడిపోయాడు. శుక్రవారం సాయంత్రం అతని మృతదేహం లభ్యం అయింది. పోలీసులు దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

కృష్ణారెడ్డి మృతికి జీవీ సంతాపం

వినుకొండ టౌన్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): వినుకొండ మండలం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు, విఠంరాజుపల్లి మాజీ సర్పంచ్, టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ వజ్రాల కృష్ణారెడ్డి శుక్రవారం అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతిచెందారు. కృష్ణారెడ్డి మృతికి ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు సంతాపం తెలిపారు. కృష్ణారెడ్డి మృతి పార్టీకి తీరని లోటని, ఆయన కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

ఎంఎస్‌ఎంఈలు దేశ ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభం: ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట టౌన్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): ఎంఎస్‌ఎంఈలు దేశ ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. శుక్రవారం నరసరావుపేట మున్సిపల్ కార్యాలయంలో వర్క్‌షాప్ ఆన్ ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో చిన్న వ్యాపారులకు రుణ సహాయం అందించటంలో నిర్లక్ష్యం తగదన్నారు. కార్యక్రమంలో స్థానిక వ్యాపారులు, ఎంఎస్‌ఎంఈ యజమానులు, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ఖైదీల సంక్షేమ దినోత్సవం

నరసరావుపేట లీగల్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): జాతిపిత మహాత్మాగాంధీ జన్మదినోత్సవాన్ని ఖైదీల సంక్షేమ దినోత్సవంగా గురువారం స్థానిక ప్రత్యేకశ్రేణి ఉప కారాగార ఆవరణలో ఘనంగా నిర్వహించారు. మండల న్యాయ సేవాధికార సంస్థ సబ్ జైలు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల న్యాయ సేవ అధికార సంస్థ ఛైర్మన్ 13వ అదనపు జిల్లా న్యాయాధికారి డాక్టర్ నేతి సత్యశ్రీ తొలుత మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం వివిధ క్రీడాంశాలలో విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రత్యేక ఉపకారాగారం పర్యవేక్షకులు సురభి అంజయ్య, డిప్యూటీ జైలర్ రాములు నాయక్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ బ్లేస్సినా, సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు జాతికి చారిత్రాత్మక స్థానం కల్పించిన నేత చంద్రబాబు

● డాక్టర్ కోడెల శివరామకృష్ణ

నరసరావుపేట టౌన్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించి తెలుగు జాతికి గుర్తింపు తీసుకువస్తే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రపంచపటంలో చారిత్రాత్మక స్థానం కల్పించారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోడెల శివరామకృష్ణ అన్నారు. గురువారం అమెరికాలలోని కన్నటీకట్ నగరంలో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ముందుగా ఎన్టీఆర్, డాక్టర్ కోడెల శివప్రసాదరావు ప్రతిమలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో తరణి పరుచూరి, విశ్వనాథ్, రమణయ్య, యోగేష్, తేజ, వెంకట్, ప్రశాంత్, సుబ్రహ్మణ్యేశ్వర సుబ్బారావు, ప్రసాద్, బాలు, హేమంత్, సతీష్, ఎన్ఆర్ఐ టీడీపీ సభ్యులు పాల్గొన్నారు.

క్లుప్తంగా...

ఈపూరు, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): ఈపూరు హైస్కూల్‌లో జరుగుతున్న ఇంటెన్సివ్ కార్యక్రమం శుక్రవారంతో ముగిసినట్లు హెచ్‌ఎం శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో శిక్షకులు కె మనోహర్, వీ బలరాం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● ఈపూరు: మండలంలోని బొగ్గరం,కొండాయిపాలెం గ్రామాలలో శుక్రవారం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహించారు. సభలో తహసీల్దారు నళిని, ఆర్ఐ పీ రామారావు, వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

● నూజెండ్ల: మండలంలోని తలార్లపల్లిలో శుక్రవారం రీ సర్వే గ్రామసభ, ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో వినుకొండ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్, అధికారులు పాల్గొన్నారు.

● నరసరావుపేట టౌన్: విజయవాడ ఉత్సవ్-2025 ఫోక్ డాన్స్ సీనియర్స్ విభాగంలో కే-రిడ్జి ఇంటర్‌నేషనల్ స్కూల్ మొదటి స్థానాన్ని కేవసం చేసుకొని విజేతగా నిలిచిందని ప్రిన్సిపాల్ బర్నబాస్ శుక్రవారం తెలిపారు. ప్రతిభచాటిన విద్యార్థులను ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు, డైరెక్టర్ కోమటినేని నాసరయ్య ఇన్‌చార్జి కోట బాహుజీ, డాన్స్ టీచర్ వెంకట్, జ్యోతిర్మయి అభినందించారు.

● నరసరావుపేట లీగల్: మొదటి పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేకడ్రైవ్ నిర్వహిస్తున్నట్లు మొదటి పట్టణ సీఐ ఎంవీ చరణ్ తెలిపారు.

● నరసరావుపేట లీగల్: రాష్ట్ర బులియన్ మర్చంట్ అధ్యక్షుడు కపలవాయి విజయ్ కుమార్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు లక్ష ఓపీ స్లిప్‌ల పుస్తకాలను వితరణగా అందచేశారు.

ఘనంగా ముగిసిన దసరా ఉత్సవాలు



అమ్మవారి రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ తదితరులు, బంతిపూల అలంకరణలో ఈపూరు మండలం కొచ్చర్ల అంకాళపరమేశ్వరి

నరసరావుపేట, అక్టోబరు 3: విజయదశమి పర్వదినాన్ని జిల్లా అంతటా వైభవంగా జరుపుకున్నారు. దసరా నవరాత్రుల ఉత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. రాజరాజేశ్వరిదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకొని భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. నరసరావుపేటలోని పాతూరులోని శ్రీగంగా పార్వతీ సమేత భీమలింగేశ్వర స్వామి ఆలయంలో పార్వతీదేవి అమ్మవారికి, వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి రాజరాజేశ్వరి అలంకారం చేశారు. శ్రీవాసవి అమ్మవారి ఊరేగింపు ఘనంగా జరిగింది. పార్వేట నిర్వహించారు. జమ్మిచెట్టుకు పూజలు చేశారు. అనంతరం పాలపిట్టను దర్శనం చేసుకున్నారు. వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, ఆలయ కమిటీ సభ్యులు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శృంగేరి శంకరమఠంలో శారదా అమ్మవారికి రాజరాజేశ్వరి అలంకారం చేశారు. విజయదశమిని పురస్కరించుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయుధ పూజ ఘనంగా చేశారు. ఎస్పీ కృష్ణారావు, పోలీసు అధికారులు ఆయుధ పూజలో పాల్గొన్నారు.

రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట టౌన్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట పట్టణంలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దసరా మహోత్సవం, రథోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి రథోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక ప్రదర్శనలు ప్రత్యేక అకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ నాగసరపు సుబ్బరాయగుప్త, టీడీపీ పట్టణ అధ్యక్షుడు గట్టుపల్లి సత్యనారాయణ, బీజేపీ రంగిశెట్టి రామకృష్ణ, అత్తులూరి వెంకట సుబ్బారావు, ఆర్యవైశ్య ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలలో పాల్గొన్న ప్రత్తిపాటి

చిలకలూరిపేట, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): దసరా పండుగ సందర్భంగా గురువారం శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు పట్టణంలోని చౌత్రాసెంటర్‌లోని ధర్మ సంఘం శ్రీవాసవి అమ్మవారి దేవస్థానం, శ్రీగంగా పార్వతి సమేత ఉమామహేశ్వరస్వామి దేవస్థానం, షరాఫ్ బజార్‌లోని రామాలయం, చిలకలూరిపేట మండలం బొప్పూడిలోని పోలేరమ్మతల్లి దేవస్థానంలో నిర్వహించిన ప్రత్యేక పూజలలో శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా దేవస్థానాల కమిటీ వారు ప్రత్తిపాటికి స్వాగతం పలికి, సన్మానించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందచేశారు.

● వినుకొండ: దసరా ఉత్సవాలలో భాగంగా బోసు బొమ్మ సెంటర్ వద్ద ఉన్న శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు ప్రత్యేకంగా కన్యకాపరమేశ్వరి కళ్యాణమండపంలో జరిగిన లక్ష కుంకుమార్చనలో పాల్గొన్నారు. అనంతరం పట్టణంలో అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. ఏనుగుపాలెం రోడ్డులోని అంకాలమ్మ దేవాలయంలో దేవదాయశాఖ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. రైలుపేటలో నవరాత్రి ఉత్సవాలను నిర్వహించారు. అమ్మవారి ప్రతిరూపాన్ని ఏర్పాటు చేసుకొని 9రోజుల పాటు పూజలు నిర్వహించి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

● ఈపూరు: దసరా ఉత్సవాలను మండలంలో వైభవంగా జరుపుకున్నారు. కొచ్చర్ల అంకాళపరమేశ్వరిని బంతిపూలతో అందంగా అలంకరించారు. యర్రబాలెం, ఈపూరు గ్రామాలలో బతకమ్మలను పెట్టి 11రోజులు పూజలు చేశారు. అనంతరం ఊరేగింపుగా బతకమ్మలను కాలువ నీటిలో నిమజ్జనం చేశారు.

● యడ్లపాడు: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చివరి రోజైన గురువారం అమ్మవారు శ్రీరాజరాజేశ్వరిదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణాలలోని జమ్మిచెట్టుకు పూజలు నిర్వహించారు. యడ్లపాడు పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఆయుధపూజలో ఎస్ఐ టి.శివరామకృష్ణ దంపతులు, స్టేషన్ సిబ్బంది పాల్గొని పూజలు నిర్వహించారు.

● రొంపిచర్ల: రొంపిచర్ల వాసవి అమ్మవారు, విప్పర్లలోని కామాక్షి అమ్మవారు మహిషాసుర మర్దని అలంకారంలో గురువారం భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ ఆవరణలో సెమీ పూజ నిర్వహించారు. విప్పర్ల నవరాత్రుల సందర్భంగా ఏర్పాటుచేసిన దుర్గమ్మ విగ్రహాన్ని అడ్డరోడ్డు సమీపంలోని కాలువలో నిమజ్జనం చేశారు. రొంపిచర్లలోని శంకరస్వామి, మదన గోపాల స్వామి ఉత్సవ విగ్రహాలకు గ్రామోత్సవం నిర్వహించారు. వాసవి అమ్మవారి ఆలయంలో హరికథా కార్యక్రమాన్ని నిర్వహించారు.



శ్రీరాజరాజేశ్వరీదేవి అలంకారంలో బోయపాలెం పార్వతీదేవి, విప్పర్లలో కామాక్షి అమ్మవారు

సరళంగా, వేగంగా సీఎంఆర్‌ఎఫ్ సాయం

● కొత్త రికార్డులు సృష్టిస్తున్న కూటమి ప్రభుత్వం ● చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పేదలకు సీఎంఆర్ఎఫ్ సాయం వేగంగా, సరళంగా అందుతోందని, కూటమి ప్రభుత్వం ఈ సాయంలో కొత్త రికార్డులు సృష్టిస్తోందని చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ నియోజకవర్గంలో అనారోగ్యం బారినపడి వైద్యసాయం కోసం దరఖాస్తు చేసుకున్న బాధితులకు తన సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు శుక్రవారం ఆయన కొత్తపేటలోని తన కార్యాలయంలో పంపిణీ చేశారు. 49మంది లబ్ధిదారులకు రూ.31.89లక్షల విలువైన చెక్కులు అందించారు. అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ ఇప్పటివరకు నియోజకవర్గంలో 1036 మందికి 7కోట్ల18లక్షల496 రూపాయల లబ్ధి చేకూరిందని చెప్పారు. వైసీపీ అయిదేళ్లలో చేసిన సాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఏడాదిన్నరలోనే అధిగమించడమే అందుకు నిదర్శనంగా పేర్కొన్నారు. ఇదే సమయంలో ప్రధానమంత్రి హామీమేరకు కూటమి ప్రభుత్వం తీసుకుని వచ్చిన జీఎస్టీ 2.0లో సామాన్య, మధ్యతరగతి వర్గాలకు ఎన్నోవిధాలుగా ఊరట, ప్రయోజనం లభిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తెస్తున్న రూ.25లక్షల ఆరోగ్య బీమాతో కిడ్నీ, లివర్, గుండె సహా ఏ అనారోగ్య సమస్య ఉన్నా కార్పొరేట్ వైద్యం పొందవచ్చన్నారు.

కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ ఏడాదిన్నరలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో అవసరమైన వైద్యులు, సిబ్బందినీ అందుబాటులో ఉంచామని చీఫ్‌విప్ జీవీ అన్నారు. గతంలో వినుకొండ ప్రభుత్వ ఆస్పత్రికి రోజుకు 20మంది మాత్రమే వచ్చేవారని, ఇప్పుడు రోజుకు 350-400మంది వరకు వస్తున్నారని, ఉత్తమ వైద్యసేవలు అందించి నాణ్యమైన మందులను ఇస్తున్నారన్నారు. అర్హత కలిగిన వైద్యులు మంచి వైద్యం అందిస్తున్నారని, ఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

బొల్లా వచ్చినా మంచి వైద్యం అందిస్తాం

కూటమి ప్రభుత్వం, తనపై, ప్రభుత్వ ఆస్పత్రులపై ఇష్టానుసారం మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బొల్లా వచ్చినా మంచి వైద్యం చేసి పంపిస్తామని చీఫ్‌విప్ జీవీ అన్నారు బొల్లాకు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని, ఎప్పుడు వచ్చినా ప్రభుత్వ ఆస్పత్రిలో మంచి వైద్యం అందిస్తామని చురకలు వేశారు.

జీఎస్టీ 2.0తో ప్రజలకు ఎంతో ప్రయోజనం

ఇదే సమయంలో జీఎస్టీ 2.0తో సామాన్య, మధ్యతరగతికి ఎంతో ప్రయోజనం చేకూరుతోందని అన్నారు. నిత్యావసర సరకుల ధరలు తగ్గుతున్నాయన్నారు.


చెక్కులు అందజేస్తున్న చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

ప్రజా సమస్యలను అధికారులు బాధ్యతగా పరిష్కరించాలి: చీఫ్ విప్ జీవీ

వినుకొండ, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని అన్ని విభాగాల అధికారులు వారివారి వద్దకు వచ్చే ప్రజా సమస్యల పరిష్కారాన్ని బాధ్యతగా పరిష్కరించాలని చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు సూచించారు. చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు తన కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యల పరిష్కారంకోసం నియోజకవర్గవ్యాప్తంగా తరలివచ్చిన ప్రజలు ఆయనను కలిసి వినతిపత్రాలు అందించారు. అవన్నీ పరిశీలించిన అనంతరం వివిధ శాఖలకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. వినతులపై అలసత్వం వహించే వారిపై, ప్రజల్ని మళ్లీమళ్లీ తిప్పించే వారిపై ఇక నుంచి కఠిన వైఖరిని తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. మొత్తంగా రెవెన్యూ, విద్యుత్, మున్సిపాలిటీ సహా వివిధ సమస్యలపై 41 అర్జీలు వచ్చాయి.

మహాత్ముడి ఆశయ సాధనే కూటమి ప్రభుత్వ లక్ష్యం: జీవీ


గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న చీఫ్‌విప్ జీవీ, కూటమి నాయకులు

వినుకొండ టౌన్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): సత్యం, అహింసా సిద్ధాంతంతో స్వాతంత్ర్యం తెచ్చిన ధన్యజీవీ మహాత్మా గాంధీజీ అని వినుకొండ ఎమ్మెల్యే, చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు కొనియాడారు. వినుకొండ పట్టణంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. నరసరావుపేట రోడ్డులోని గాంధీ విగ్రహానికి ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావులు కూటమి నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ నేటి యువత గాంధీజీ సిద్ధాంతాల్ని అర్థం చేసుకుని ముందుకు వెళితే ఎన్నో విజయాలు సాధిస్తారన్నారు. మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● గాంధీ జయంతి సందర్భంగా స్థానిక నరసరావుపేట రోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు యేరువ వెంకటనారాయణ, కార్యదర్శి బాజీ, కోశాధికారి నవీన్, రోటరీ జిల్లా ముఖ్యులు ఆలా శ్రీనివాసరావు, గిరిబాబు, ఉపాధ్యక్షుడు పెనుగొండ శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, రోటరీ ఫౌండేషన్ డైరెక్టర్ మస్తాన్, సభ్యుడు రాజశేఖరరెడ్డి, శ్రీనివాసరావు, నాగేంద్రుడు మాష్టారు, బ్యాంక్ బాలరాజు, గాలి చిన్నకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అరవిందబాబు నివాళి

నరసరావుపేట టౌన్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ 156వ జయంతి సందర్భంగా గురువారం టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే అరవిందబాబు నివాళి అర్పించారు. అనంతరం స్టేషన్ రోడ్డు, మున్సిపల్ కార్యాలయం వద్ద మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమాలలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. జనసేన పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ జిలానీ మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తదితరులు

● నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో మహాత్మాగాంధీ జయంతి వేడుకల్లో జిల్లా రెవెన్యూ అధికారి కే మురళి, కలెక్టరేట్ ఏవోలు మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

● యడ్లపాడు: మహాత్మాగాంధీ చూపిన అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలు అనుసరణీయమని ఎస్ఐ టి శివరామకృష్ణ అన్నారు. యడ్లపాడు పోలీస్ స్టేషన్‌లో గాంధీ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్ముని చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.


అధికారులతో సమావేశమైన చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

రైతులకు సక్రమంగా ఎరువులు అందించాలి: చీఫ్‌విప్ జీవీ

వినుకొండ టౌన్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): రైతులకు కావలసిన యూరియా, డీఏపీ ఎరువులు సక్రమంగా సరఫరా చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. రైతుల నుంచి ఆయన దృష్టికి వచ్చిన ఎరువుల సమస్యలపై శుక్రవారం వ్యవసాయ కమిషనర్ ఢిల్లీరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జగ్గారావులతో చీఫ్ విప్ జీవీ మాట్లాడారు. సొసైటీ వద్ద ఎరువులు తీసుకోవడానికి వచ్చిన రైతులకు కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నియోజకవర్గంలోని సొసైటీలో రైతులకు ఎరువులు అందించాలని అందుకు భిన్నంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, జనసేన నాయకులు నాగశ్రీను రాయల్, తదితరులు పాల్గొన్నారు.


సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ప్రత్తిపాటి

35 మందికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

చిలకలూరిపేట, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): చిలకలూరిపేట నియోజకవర్గానకు చెందిన 35మందికి రూ.34లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఇక్కడి తన నివాసంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, చిలకలూరిపేట మండల టీడీపీ అధ్యక్షుడు జవ్వాజి మదన్ మోహన్ పాల్గొన్నారు.

● పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో మాలధారణ చేసిన స్వాములకు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు గురువారం ప్రారంభించారు. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గట్టినేని సాయి, కోట పూర్ణచంద్రరావు, జాస్తి కిన్ను, వారి మిత్రమండలి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

సీఆర్ క్లబ్‌లో సింథటిక్ టెన్నిస్ కోర్టు ప్రారంభం

చిలకలూరిపేట, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సీఆర్ క్లబ్‌లో రూ.30లక్షల వ్యయంతో నిర్మించిన సింథటిక్ టెన్నిస్ కోర్టును శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు, పికిల్ బాల్ కోర్టును క్లబ్ కార్యదర్శి పావులూరి శ్రీనివాసరావు గురువారం ప్రారంభించారు. ఎమ్మెల్యే పుల్లారావును, ఆయన వెంట కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ కరిముల్లాను క్లబ్ పాలకవర్గ సభ్యులు, టెన్నిస్ కమిటీ సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షుడు చెరుకూరి కాంతయ్య, కోశాధికారి మక్కెన నరసింహారావు పాల్గొన్నారు.

ఏపీపీటీడీ కార్మిక పరిషత్ యూనియన్ ప్రారంభం

స్థానిక ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్‌లో నూతనంగా ఏర్పాటైన ఏపీపీటీడీ (ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్టుమెంట్) కార్మిక పరిషత్ యూనియన్‌ను ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు గురువారం ప్రారంభించారు. యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఆర్టీసీ సిబ్బంది న్యాయమైన హక్కులను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, యార్డు ఛైర్మన్ షేక్ కరిముల్లా, కార్మిక పరిషత్ ప్రెసిడెంట్ శేషగిరిరావు, జనరల్ సెక్రటరీ వై.శ్రీనివాసరావు, టీ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసరావు, నియోజకవర్గ అధ్యక్షుడు అద్దంకి వరప్రసాద్, పావులూరి వెంకటేశ్వర్లు, వి.బాబురావు, థామస్, దాసు, సైదా అహమ్మద్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

రూ.4.64 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

యడ్లపాడు, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): యడ్లపాడు మండలంలోని బోయపాలెం, జగ్గాపురం గ్రామాలలో పర్యటించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పలు అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం శంకుస్థాపనలు చేశారు. రూ.32లక్షలతో నిర్మించనున్న జగ్గాపురం పంచాయతీ కార్యాలయ భవనం, రూ.1.94కోట్లతో నిర్మించనున్న బోయపాలెం-ఉన్నవ బీటీ రోడ్డు, 370 మీటర్ల సీసీ రోడ్డు, డ్రెయిన్లు, బోయపాలెం నుంచి లింగారావుపాలెం వరకు రూ.2.40కోట్ల సీఆర్డీఏ నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. వీటితో పాటు జగ్గాపురంలో పల్లె పండుగా కార్యక్రమంలో భాగంగా ఎస్టీ కాలనీలో నిర్మించిన సీసీరోడ్డు, డ్రెయిన్‌లు, స్కూల్ కాంపౌండ్ వాల్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. బోయపాలెంలో జరిగిన సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొని జీఎస్టీ సంస్కరణలపై అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో జగ్గాపురం గ్రామ సర్పంచ్ ముద్దన తులశమ్మ, టీడీపీ నాయకులు ఎం.నాగేశ్వరరావు, పి.వెంకటేశ్వర్లు, కె.రఘురామారావు, ఎం.సుబ్బారావు, జనసేన నాయకులు రామారావు, ఏఎంసీ ఛైర్మన్ కరిముల్లా, వైస్‌ఛైర్మన్ పిల్లి కోటి, పంచాయతీరాజ్ డీఈ బాలకృష్ణ సీఆర్డీఏ అధికారులు పాల్గొన్నారు.

జీఎస్టీ 2.0తో రైతులకు మరింత ప్రయోజనం

● ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు


యలమందల గ్రామంలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే

నరసరావుపేట రూరల్, అక్టోబరు 3 (ఆంధ్రజ్యోతి): జీఎస్టీ 2.0తో రైతులకు మరింత ప్రయోజనం అని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. నరసరావుపేట మండలం యలమందలలో జీఎస్టీ 2.0పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ పరికరాల మీద 18 శాతం నుంచి 5శాతం తగ్గాయని రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జగ్గారావు, పీడీ సిద్ద లింగమూర్తి, జిల్లా ఉద్యానవన అధికారి వెంకట్రావు, మైక్రో ఇరిగేషన్ పీడీ ఆంజనేయులు, పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారి రామారావు, ఎంపీడీవో కృష్ణకుమారి, వ్యవసాయ శాఖ ఏడీఏ శ్రీనివాసరావు, ఏవో శాంతి, ఏఈవో బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు..

● నరసరావుపేట రూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ సంస్కరణలు ప్రజలకు ఏంతో ప్రయోజనంగా ఉన్నాయని జిల్లా వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ స్టీవెన్సన్ తెలిపారు. పట్టణ ప్రముఖులతో స్థానిక మునిసిపల్ ట్రావెలర్ బంగాళాలో శుక్రవారం వర్కుషాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ రంగాలలోని ప్రముఖులు హాజరై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అనంతరం నరసరావుపేట ప్రకాష్‌నగర్‌లో ఇంటింటికి తిరిగి జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా వాణిజ్య పన్నుల శాఖ జాయింట్ కమిషనర్ స్టీవెన్సన్‌పాత్రో, నరసరావుపేట వాణిజ్యపన్నుల అధికారి రామారావు, పల్నాడు జిల్లా ఆడిటర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఫణి రాజకుమార్, వేణుమాధవ్, వనమా సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

● యడ్లపాడు: మండంలోని లింగారావుపాలెం గ్రామంలో సూపర్ జీఎస్టీ..సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని వ్యవసాయాధికారులు శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి హరిప్రసాద్, పశువైద్యాధికారి డాక్టర్ కబ్బిరెడ్డి, జేవీవో బి లక్ష్మీశేషసాయి, ఎంపీటీసీ తోకల వీరరాఘవయ్య, గ్రామపెద్దలు కట్టా శ్రీహరి, నంబూరి కృష్ణారావు, రైతులు పాల్గొన్నారు.

● వినుకొండ టౌన్: పట్టణంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై ట్రాక్టర్ ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. దీనిలో భాగంగా వినుకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు సీహెచ్ రవికుమార్ వినుకొండ తహశీల్దార్ సురేష్ కుమార్, ఉద్యానవన అధికారి రసూల్ మండల వ్యవసాయ అధికారి జి.వరలక్ష్మి తగ్గిన జీఎస్టీపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సుందర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ సీహెచ్ మురళీధర్ శ్రీహరి, ఏఈవోఆర్ ఆరిఫ్, వీఏవో అశోక్, రైతులు పాల్గొన్నారు

● ఈపూరు: కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జీఎస్టీనితో ప్రజలకు ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళలో జీఎస్టీ తగ్గింపు వలన ప్రజలకు కలిగే లాభాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. అదేవిదంగా ఈపూరులో ఎంపీడీవో, ఏవో రైతులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లిఖార్జునరావు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, ఈపూరు సొసైటీ అధ్యక్షుడు విడపలపాటి హనుమయ్య, అంగలూరు సొసైటీ అధ్యక్షుడు తిరుమలశెట్టి బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

● నూజెండ్ల: జీఎస్టీ తగ్గింపుపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు మండల కేంద్రం నూజెండ్లలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జి.రమేష్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు వస్తువుల కొనుగోలులో జీఎస్టీ తగ్గింపును గమనించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి ఉమాదేవి వ్యవసాయ అధికారి ఆంజనేయులు నాయక్ పాల్గొన్నారు.